RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 03 సంచిక : 02 ఆదివారం 30-11-2025 పేజీలు : 8

## దిత్వా తుఫాను ప్రభావంతో తమిళనాడులో భారీ వర్షాలు

**వర్షాల నేపథ్యంలో పలు విమాన సర్వీసులు రద్దు**

**అడ్వైజరీ జారీ చేసిన ఎయిరిండియా, ఇండిగో సంస్థలు**

**54 విమాన సర్వీసులు రద్దు చేసినట్లు చెన్నై విమానాశ్రయ అధికారులు వెల్లడి**

దిత్వా తుఫాను ప్రభావంతో తమిళనాడులోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా పలు విమాన సర్వీసులను రద్దు చేశారు. ఇండిగో, ఎయిరిండియా సంస్థలు ఇప్పటికే ప్రయాణికులకు సూచనలు జారీ చేశాయి. ప్రభుత్వం రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించింది. భారీ వర్షాల నేపథ్యంలో వివిధ జిల్లాలకు నడిచే 54 విమాన సర్వీసులను రద్దు చేసినట్లు చెన్నై విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. విమానాశ్రయానికి బయలుదేరే ముందు విమాన సర్వీసు స్టేటస్‌ను పరిశీలించుకోవాలని ఎయిరిండియా, ఇండిగో సూచించాయి. భారీ వర్షాలు, ఈదురు గాలుల కారణంగా చెన్నైతో సహా దక్షిణాది నగరాల నుంచి రాకపోకలు సాగించే సర్వీసులపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయా సంస్థలు పేర్కొన్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే కూడా అప్రమత్తమైంది.



## 3 ట్రిలియన్ల ఎకానమీ లక్ష్యంలో విద్యుత్ ఉత్పత్తే కీలకం : భట్టి విక్రమార్క

- రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి, భవిష్యత్ అవసరాల కోసం సన్నద్ధతపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పవర్ పాయింట్ ప్రజంటేషన్
- 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని వెల్లడి

2లో



## హైదరాబాద్‌లో మరో రెండు ఇందిరమ్మ క్యాంటీన్లు.. ప్రారంభించిన మంత్రి పొన్నం

- హైదరాబాద్‌లో రెండు కొత్త ఇందిరమ్మ క్యాంటీన్ల ప్రారంభం
- కార్మికులతో కలిసి అల్పాహారం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
- మరిన్ని క్యాంటీన్లను విస్తరించాలని జీహెచ్ఎంసీ అధికారులకు ఆదేశం

2లో

# భారత్‌కు పుతిన్.. మోదీతో ఆ డీల్‌పై కీలక చర్చలు..

రష్యా అధ్యక్షుడు పుతిన్ డిసెంబర్ 4, 5న భారత్‌లో పర్యటిస్తారు. 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీతో ద్వైపాక్షిక సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయనున్నారు. S400 క్షిపణులు, $S_u$-57 యుద్ధ విమానాల కొనుగోలు, చమురు డిస్కౌంట్‌లు, ఉక్రెయిన్ వివాదంపై కీలక చర్చలు జరుగుతాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండు రోజుల పర్యటన నిమిత్తం డిసెంబర్ 4 నుండి 5 వరకు భారత్‌ను సందర్శించనున్నారు. ఈ పర్యటనలో ఆయన 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు పుతిన్ ద్వైపాక్షిక సంబంధాలలో పురోగతిని సమీక్షించనున్నారు.



విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ పర్యటనను ధృవీకరించింది.“ ఈ పర్యటన ఇరు దేశాల నాయకత్వానికి ప్రత్యేకం. విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, అలాగే ప్రపంచ సమస్యలపై అభిప్రాయాలను పంచుకోవడానికి అవకాశం కల్పిస్తుంది”అని తెలిపింది.

ఈ శిఖరాగ్ర సమావేశంలో రక్షణ అంశాలు అజెండాలో ప్రముఖంగా ఉన్నాయి. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ సమయంలో S-400 వ్యవస్థ చాలా బాగా పనిచేశాయని రుజువు కావడంతో, భారత్ రష్యా నుంచి మరిన్ని S-400 వ్యవస్థలను కొనుగోలు చేయాలని చూస్తోంది. అయితే S-400 క్షిపణి వ్యవస్థల డెలివరీలో ఆలస్యం జరుగుతోంది. ఈ జాప్యానికి గల కారణాలను, మిగిలిన డెలివరీలు ఎప్పుడు పూర్తవుతాయో రష్యాను అడుగుతామని రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ తెలిపారు. కనీసం రెండు స్క్వాడ్రన్ల అత్యాధునిక Su-57 యుద్ధ విమానాలను కొనుగోలు చేసే విషయం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. అలాగే UH, సుఖోయ్ అప్‌గ్రేడేషన్ వంటి ఇతర ప్రధాన కార్యక్రమాలలో జాప్యాలను కూడా చర్చించి, వాటిని వేగవంతం చేయడానికి కృషి చేస్తామని సింగ్ తెలిపారు.

పుతిన్ పర్యటనలో అంతర్జాతీయ అంశాలు కూడా కీలకంకానున్నాయి. అమెరికా ఆంక్షల తర్వాత భారత్ చమురు కొనుగోళ్లను తగ్గించింది. అందుకే భారత్‌కు ముడి చమురు కొనడానికి రష్యా మరిన్ని డిస్కౌంట్‌లు ఇచ్చే అవకాశం ఉంది. ఉక్రెయిన్ వివాదం

మిగతా 2లో

- ప్రపంచ రాజకీయాల్లో ఆసక్తి..
- రక్షణ సహకారం - 400 క్షిపణి వ్యవస్థలు
- చమురు - ఉక్రెయిన్ వివాదం



## హైదరాబాద్ నుంచి వరంగల్‌కు వందే భారత్ రైల్లో ప్రయాణించిన కేంద్రమంత్రి

- వరంగల్ రైల్వే స్టేషన్‌లో చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించిన కిషన్ రెడ్డి
- భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కిషన్ రెడ్డి
- వరంగల్ విమానాశ్రయ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు వెల్లడి
- అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరు : కిషన్ రెడ్డి
- వందేభారత్ రైలులో వరంగల్ చేరుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- ఆధునిక పద్ధతిలో నిర్మాణాలు జరుగుతున్నాయని, రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

2లో

## బీఆర్ఎస్ దీక్షా దివస్‌పై మంత్రి సీతక్క విమర్శలు

- బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరోజే నిర్వహించేవారన్న సీతక్క
- ప్రజలకు పదేళ్లలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్
- రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో చెబుతామన్న మంత్రి

2





2లో

## ‘మేమెందుకు భయపడతాం? వాళ్లకే అసలు భయం!’

- పాక్ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టిన భారత్
- యూకేలో ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో భారత్, పాక్ అధికారుల మధ్య జరగాల్సిన చర్చలకు బ్రేక్
- చివరి నిమిషంలో భారత అధికారులు వెనుదిరిగారంటూ పాక్ తప్పుడు ప్రచారం

## ఎర్రకోట నిందితులకు 10 రోజులు కస్టడీ

- అల్ ఫలా వర్సిటీలో రూ.18 లక్షలు స్వాధీనం
- ఓ ప్లాస్టిక్ కవర్‌లో దాచిన 18 లక్షల రూపాయల నగదును గుర్తించిన అధికారులు



2లో



## అగ్ని గుండమై భగ భగ మండిన రోజు.. ఆ రోజు : కేటీఆర్

నవంబర్ 29, 2009 ఉద్యమ ప్రస్థానంలో ఒక ఉజ్వల దృశ్యం. సావు నోట్లో తలపెట్టిన ఒక సాహసి సాహసం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ శవయాత్రనా.. తెలంగాణ జైత్ర యాత్రనా.. అంటూ ఒక మహానాయకుడు గర్జించిన రోజు నవంబర్ 29, 2009. ఒక నినాదం.. సమరనాదం యావత్ జాతిని ఏకం చేసింది. పోరాట సముద్రం పోటెత్తి సునామి సృష్టించిన రోజులు ఆ పదకొండు రోజులు. అగ్నిపర్వతం బద్దలైనట్టు.. భూకంపం పుట్టినట్టు.. పెను తుపాను తీరాన్ని తాకినట్టు తెలంగాణ ఉద్యమ శిఖరం శిగమూగింది ఆనాడు. ముక్కోటి గొంతులు ఒక్కటై..

# హైదరాబాద్ నుంచి వరంగల్‌కు వందే భారత్ రైల్లో ప్రయాణించిన కేంద్రమంత్రి



**హైదరాబాద్ :** హైదరాబాద్ నుండి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణించి వరంగల్ చేరుకున్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం రైల్వే స్టేషన్ క్యాంటీన్‌లో 'చాయ్ పే' చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ నగరంలోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. గరంలో పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వరంగల్ విమానాశ్రయ పనులను వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. ఇక్కడి నుండి తొలుత ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నామని, తర్వాత స్పందనను బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతామని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని కేంద్ర మంత్రి అన్నారు. అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. కాజీపేట రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని అన్నారు. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చిందని, ఇందులో భాగంగా రామప్ప ఆలయ అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని ఆయన అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రైల్వేకోచ్‌ల తయారీ యూనిట్ కల సాకారం కాబోతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. షెడ్యూల్ ప్రకారమే పనులు పూర్తవుతున్నాయని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఆధునిక పద్ధతిలో నిర్మాణాలు జరుగుతున్నాయని, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఆర్వోబీలు, ఆర్‌యూబీలు పూర్తి చేస్తున్నామని వివరించారు. వరంగల్‌లో పర్యటించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు.

**కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునీకరణ :** పీఎం మిత్ర పథకం కింద టెక్స్‌టైల్ పార్క్ చేపడుతున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. వరంగల్ విమానాశ్రయం నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్ణయించామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూమి అప్పగిస్తే త్వరగా నిర్మాణం జరుగుతుందని అన్నారు. వరంగల్ నుంచి ముందుగా ఏటీఆర్ విమానాలు నడపాలని నిర్ణయించామని, కాజీపేట రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయని, కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని తెలిపారు.

**పెండింగ్‌లో ఉన్న ఆర్వోబీలు, ఆర్‌యూబీలు పూర్తి చేస్తున్నాం : కిషన్ రెడ్డి**

**పత్తి కొనుగోలు కేంద్రాలు పెంచాలి :** అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరు అయ్యాయని, హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చిందని చెప్పారు. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. కబ్జాలకు గురవుతున్న వరంగల్ ఖిల్లా భూములను రక్షించాలని కోరారు. పత్తి కొనుగోళ్లపై సీసీఐ అధికారులతో చర్చించామని, గత సంవత్సరం 41 లక్షల పత్తి బేళ్లను సీసీఐ కొనుగోలు చేసిందని, గత సంవత్సరం కంటే ఈసారి పత్తి కొనుగోలు కేంద్రాలను పెంచామని, పత్తి కొనుగోలు కేంద్రాలు 113 నుంచి 127కు పెంచామని ఆయన వివరించారు.

**రైల్వేస్టేషన్ క్యాంటీన్‌లో 'ఛాయ్ పే' చర్చా కార్యక్రమం :** వరంగల్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శనివారం ఉదయం పరిశీలించారు. ఇందుకోసం ఆయన వందేభారత్ ట్రైన్‌లో హైదరాబాద్ నుంచి వరంగల్ చేరుకున్నారు. అనంతరం రైల్వేస్టేషన్ క్యాంటీన్‌లో 'ఛాయ్ పే' చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. కేంద్రమంత్రికి పూర్ణకుంభంతో అర్చకులు స్వాగతం పలికారు.

"రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కోసం మొదటి ఫేజ్‌లో భాగంగా 521 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇంకా దీనికి కావాల్సిన పరికరాలు రావాల్సి ఉంది. చాలా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి ఈ యూనిట్ నిర్మాణం చేపడుతున్నాం. ఇక్కడ ఇప్పటికే 75 శాతం పనులు పూర్తయినందున సంతోషంగా ఉంది. వచ్చే ఏడాదిలో దీన్ని పూర్తి చేసేలా లక్ష్యంగా పెట్టుకుని ముందుకెళ్తున్నాం. ఇక్కడి నుంచి దేశమంతటికీ రైల్వే అనుసంధానం ఉంది. కాబట్టి, ఇక్కడ తయారు చేసే అన్ని రకాల ఉత్పత్తులను చాలా వేగవంతంగా అన్ని రాష్ట్రాలకు పంపిణీ చేసే అవకాశం ఉంది. ఈ రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ దేశ రైల్ నెట్‌వర్కును మరింతగా అభివృద్ధి పరిచేందుకు ఉపయోగపడుతుంది."– కిషన్ రెడ్డి, కేంద్రమంత్రి

# 'మేమెందుకు భయపడతాం? వాళ్లకే అసలు భయం!'

భారత్‌పై మరోసారి తన అక్కసును వెళ్లగక్కింది పాకిస్థాన్. యూకేలో జరిగే ప్రముఖ చర్చల్లో పాల్గొనకుండా భారత అధికారులు వెనుదిరిగారంటూ తప్పుడు ప్రచారాలు చేసింది. అయితే దీనిపై స్పందించిన సీనియర్ న్యాయవాది సాయి దీపక్ గట్టిగా బదులిచ్చారు. దాయాది దేశం తన తప్పుడు ప్రచారాలను ఇంకా కొనసాగిస్తూనే ఉందన్నారు. భారత్ తరఫున పాల్గొనాల్సిన మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం. ఎం. నరవాణే, సుబ్రమణియన్ కొన్ని కారణాల వల్ల చర్చకు హాజరుకాలేకపోతున్నందున, వీరికి ప్రత్యామ్నాయాలు చూపాలని యూనియన్ అధికారులు తనను కోరారని దీపక్ తెలిపారు.

**అసలేం జరిగిందంటే?**

యూకేలో ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో గురువారం భారత్– పాక్ అధికారుల మధ్య చర్చ జరగాల్సి ఉంది. ఈ చర్చల్లో భారత్ తరఫున మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం. ఎం. నరవాణే, సుబ్రమణియన్ స్వామి, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్‌లు పాల్గొనాల్సి ఉంది. పాక్ నుంచి ఆ దేశ మాజీ విదేశాంగ మంత్రి హీనా రబ్బానీ, యూకేలోని రాయబారి మొహమ్మద్ ఫైసల్, రిటైర్డ్ జనరల్ జుబైరా మహమూద్ హయత్‌లు హాజరుకానున్నారు. అయితే ఈ చర్చల్లో పాల్గొనకుండా భారత అధికారులు చివరి నిమిషంలో వెనుదిరిగారంటూ యూకేలోని పాక్ రాయబార కార్యాలయం తప్పుడు ప్రచారానికి తెరలేపింది. పాక్ బృందం ఇప్పటికే లండన్‌లో సిద్ధంగా ఉంది. ఆక్స్‌ఫర్డ్ చర్చల్లో పాల్గొనాల్సి ఉంది. అయితే, ఇందులో పాల్గొనకుండా భారత్ బృందం వైదొలగాలని నిర్ణయించుకుందని యూనియన్ నిర్వాహకులు పేర్కొన్నారు. అయితే అందుకు కారణాలు మాత్రం తెలపలేదు అని ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

అయితే ఈ విషయంపై స్పందించిన న్యాయవాది దీపక్ దాయాది దేశానికి గట్టిగా బదులిచ్చారు. పాక్ అబద్ధపు ప్రచారాలు చేయడం మానుకోలేదన్నారు. ఇద్దరు అధికారులు హాజరు కాలేకపోతున్నందున తాను యూకేకు వెళ్లి మరో బృందాన్ని ఏర్పాటు చేసుకొని చర్చకు సిద్ధమైనట్లు దీపక్ తెలిపారు. అయితే చర్చకు కొన్ని గంటల ముందు యూనియన్ అధికారులు తనకు కాల్ చేసి పాక్ తరఫున హాజరవ్వాల్సిన బృందం యూకేకు రాలేదని వెల్లడించారని చెప్పారు. దీంతో చర్చ ఆగిపోయిందని ఇది తనకు ఆగ్రహం తెప్పించిందని దీపక్ తెలిపారు. పాక్ బృందం కూడా యూకేలో ఉందని, అయితే భారత్‌తో చర్చల్లో పాల్గొనేందుకు భయపడి వెనుదిరిగినట్లుగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు. తమను నేరుగా ఎదుర్కోలేక దాక్కుందని ఎద్దేవా చేశారు. పాక్ బృందం ఇంకా ఆక్స్‌ఫర్డ్‌లోనే ఉంటే తమతో చర్చకు రావాలని ఆయన పాక్‌కు సవాల్ విసిరారు. ప్రపంచమంతా చూసే చర్చలో భారత్‌ను ఎదుర్కోవడానికి బదులుగా, పాక్ పిల్లల వెనుక ఎందుకు దాక్కుందని దీపక్ ప్రశ్నించారు. ఇదిలా ఉండగా దీపక్ సోషల్ మీడియాలో చేసిన పోస్టులు, ఆయన పంచుకున్న ఆధారాల ఆధారంగా, భారత్‌పై పాక్ చేసింది అసత్యప్రచారమని, చర్చకు చివరి క్షణంలో భారత్ వెనక్కి తగ్గిందని పాక్ చేస్తున్న వాదనలు నిరాధారమైనవని స్పష్టం చేశాయి.

# 3 ట్రిలియన్ల ఎకానమీ లక్ష్యంలో విద్యుత్ ఉత్పత్తే కీలకం : భట్టి విక్రమార్క

విద్యుత్ అవసరాలు తీర్చేందుకు ప్రణాళికలు తయారు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి, భవిష్యత్ అవసరాల కోసం సన్నద్ధతపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. స్పష్టమైన అవగాహనతో విద్యుత్ రంగంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్నామని అన్నారు. 2047 వరకు 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా చేరాలని తీర్చిదిద్దుతున్నామని హామీ ఇచ్చారు. సీఎం, కేబినెట్ సహచరులు కలిసి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా చేరడానికి పెట్టుబడులు రావాలని, రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని వెల్లడించారు. ఉత్పత్తి రంగాలు అభివృద్ధి చెందితేనే ఆశించిన స్థాయిలో ఎకానమీ ఉంటుందని, పదేళ్లుగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 10 శాతం విద్యుత్ డిమాండ్ పెరిగిందని వివరించారు.

**ఏటా 10 శాతం పవర్ గ్రోత్ :** 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని భట్టి విక్రమార్క అన్నారు. ఆ దిశగా విద్యుత్ తయారు చేసుకోవాలని ప్రణాళికలు చేస్తున్నామని, ఎనర్జీ వినియోగంలో భారత్ ఆరో స్థానంలో ఉందని గుర్తు చేశారు. 2014లో పవర్ డిమాండ్‌లో 6,755 మెగావాట్లు ఉండేదన్న ఆయన 2025లో 18,138 మెగావాట్లకు పెరిగిందని తెలిపారు. 2034 నాటికి 39,229 మెగావాట్లకు పెరుగుతుందని, 2025 నుంచి ప్రతి ఏటా 8.50 శాతం పెరుగుతుందని, 2047 నాటికి ప్రతి ఏటా 10 శాతం పవర్ గ్రోత్ అవసరం ఉంటుందని పేర్కొన్నారు.

**ట్రిలియన్ల ఎకానమీ లక్ష్యంలో విద్యుత్ ఉత్పత్తే కీలకం : భట్టి విక్రమార్క**

**హైదరాబాద్ గ్లోబల్ హబ్‌కు మారబోతోంది :** విద్యుత్ ఉంటేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. భవిష్యత్తులో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌కు మారబోతోందని, 2047 నాటికి లక్ష మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని అన్నారు. విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెరగాలని సూచించారు. ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి 24,760 మెగావాట్లని, విద్యుత్ స్టోరేజ్‌పై ఇప్పటి వరకు ఎలాంటి ప్రణాళికలు చేయలేదని, అవసరాలకు తగ్గట్టుగా ఎనర్జీ స్టోరేజ్‌కు ప్రణాళిక లేదని వివరించారు.

విద్యుత్ ఉత్పత్తిపై భారం : విద్యుత్‌ను బ్యాటరీ స్టోరేజ్, పంప్‌డ్ స్టోరేజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని, రాష్ట్రంలో 12 ప్రాంతాల్లో పంప్‌డ్ స్టోరేజ్ పాయింట్లకు అవకాశం ఉందని తెలిపారు. పంప్‌డ్ స్టోరేజ్‌కు తెలంగాణ అనుకూలమైన రాష్ట్రమని, ఏపీలో ఒక్క ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. రాష్ట్రానికి కావాల్సిన వాటర్, ఎనర్జీ పుష్కలంగా ఉన్నాయని, ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ముందుకెళ్తోందని తెలిపారు. యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ వద్ద ఎక్కడా బొగ్గు గనులు లేవని, వందల కిలోమీటర్ల నుంచి బొగ్గు తీసుకురావాల్సి వస్తోందని, విద్యుత్ ఉత్పత్తిపై భారం పడుతోందని అన్నారు. ప్రభుత్వం బొగ్గు గనుల వద్దనే థర్మల్ ప్రాజెక్ట్‌ను నిర్మించాలని చూస్తుందని, ఎన్టీపీసీ, జెన్‌కో ఎవరు తక్కువ ధరకు నిర్మిస్తే వారికే ఇస్తామని, గత ప్రభుత్వం మాదిరిగానే కొనసాగుతుందని అనుకుంటున్నారని, అది తప్పని వివరించారు. "ఉత్పత్తి రంగాలు పెద్ద ఎత్తున అభివృద్ధి చెందితేనే వాటి ద్వారా ఉత్పత్తి భారీ స్థాయిలో పెరిగి రాష్ట్ర జీఎస్టీకి ఉపయోగపడుతోంది. ఎకానమీ ఆశించిన స్థాయిలో వస్తోంది. ఉత్పత్తి రంగాలకు పవర్ చాలా ముఖ్యం.

విద్యుత్ ఉంటేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయి. భవిష్యత్తులో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోంది. 2047 నాటికి లక్ష మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుంది. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఆ దిశగా విద్యుత్ తయారు చేసుకోవాలని ప్రణాళికలు చేస్తున్నాం."– భట్టి విక్రమార్క, డిప్యూటీ సీఎం

# హైదరాబాద్‌లో మరో రెండు ఇందిరమ్మ క్యాంటీన్లు.. ప్రారంభించిన మంత్రి పొన్నం

నగరంలో ఉపాధి కోసం వచ్చే పేద కార్మికుల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ క్యాంటీన్లను విస్తరిస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం కవాడిగూడ కల్పన థియేటర్ వద్ద, బాగ్‌లింగంపల్లిలోను ఏర్పాటు చేసిన రెండు కొత్త క్యాంటీన్లను నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రారంభించారు.

ఈ క్యాంటీన్లను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో నగరవ్యాప్తంగా మరిన్ని ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఈ క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతలను మహిళా పొదుపు సంఘాలకే అప్పగించి,

వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే మహిళా సంఘాలకు వడ్డీలేని బ్యాంకు రుణాలు ఇప్పిస్తామని కూడా ఆయన భరోసా ఇచ్చారు. మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ, నగరంలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన ఈ భోజన కేంద్రాలను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించడం అభినందనీయమని ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. అనంతరం

మంత్రి పొన్నం, మేయర్, ఇతర ప్రజాప్రతినిధులు క్యాంటీన్లలో కార్మికులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతారెడ్డి, పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# సీపీ సజ్జనార్ కీలక నిర్ణయం.. సంచలన కేసుల కోసం హైదరాబాద్ పోలీసుల కొత్త అస్త్రం

**హైదరాబాద్‌లో సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సీఐటీ) ఏర్పాటు**

**సీపీ సజ్జనార్ ఆధ్వర్యంలో పోలీసు శాఖ సన్నాహాలు**

**సంచలన, కీలక కేసులను సీఐటీకి అప్పగించాలని నిర్ణయం**

హైదరాబాద్ పోలీసు శాఖ దర్యాప్తు ప్రక్రియను మరింత పటిష్టం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకోనుంది. నగరంలో సంచలనం సృష్టించే, కీలకమైన కేసుల విచారణ కోసం ప్రత్యేకంగా సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సీఐటీ)ను ఏర్పాటు చేసేందుకు పోలీస్ కమిషనర్ సజ్జనార్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ కొత్త బృందం ఏర్పాటుతో ముఖ్యమైన కేసుల దర్యాప్తు వేగవంతం అవుతుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.ప్రస్తుతం అన్ని రకాల కేసులను స్థానిక పోలీస్ స్టేషన్లు, ఇతర విభాగాలు దర్యాప్తు చేస్తున్నాయి. అయితే, సీఐటీ ఏర్పాటు ద్వారా సాధారణ కేసులతో సంబంధం లేకుండా కేవలం సంచలనాత్మక కేసులపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించే అవకాశం ఉంటుంది. ఇది దర్యాప్తులో జాప్యాన్ని నివారించి, నాణ్యతను పెంచుతుందని పోలీసు శాఖ అంచనా వేస్తోంది.

# భారత్‌కు పుతిన్.. మోదీతో ఆ డీల్‌పై కీలక చర్చలు..

త్వరగా ముగియాలని, శాశ్వత శాంతి నెలకొనాలని ప్రధాని మోదీ పదేపదే కోరుతున్నారు. ఈ యుద్ధాన్ని ఆపే శాంతి మార్గం గురించి కూడా మోదీ, పుతిన్ చర్చిస్తారు. ఇటీవల విదేశాంగ మంత్రి జైశంకర్ ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రీ సిబిహాతో చర్చించి, వివాదాన్ని త్వరగా ముగించడానికి, శాశ్వత శాంతిని నెలకొల్పడానికి భారత్ మద్దతు ఇస్తుందని పునరుద్ఘాటించారు. ఈ అంశంపై పుతిన్, మోదీ మధ్య చర్చల్లో కీలక స్థానం లభించే అవకాశం ఉంది.

రష్యా ఎప్పుడూ భారతదేశానికి ఒక నమ్మకమైన స్నేహితుడిగా ఉంది. ఈ పర్యటన ద్వారా ఇరు దేశాల సంబంధాలు మరింత బలపడతాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, పుతిన్‌కు విందు ఇవ్వనున్నారు. పుతిన్ చివరిసారిగా డిసెంబర్ 2021లో భారతదేశంలో పర్యటించారు.

# బీఆర్ఎస్ దీక్షా దివస్‌పై మంత్రి సీతక్క విమర్శలు

బీఆర్ఎస్ చేపట్టిన దీక్షా దివస్‌పై తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరోజే దీక్షా దివస్ నిర్వహించేవారని, అధికారం కోల్పోయిన తర్వాత ఇప్పుడు పది రోజుల పాటు ఆ పేరుతో నాటకాలు ఆడుతున్నారని ఆమె దుయ్యబట్టారు. పదేళ్లలో ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమిటో ఈ దీక్షా దివస్‌లో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎంతో చేసిందని అన్నారు. ఈ విజయాలను ప్రజలకు వివరించేందుకు తాము పది రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వీటిని అడ్డుకునే కుట్రతోనే బీఆర్ఎస్ దీక్షా దివస్ పేరుతో నాటకాలు ఆడుతోందని ఆమె మండిపడ్డారు. తెలంగాణ వచ్చాక వందల రెట్లు లబ్ధి పొందింది కేసీఆర్ కుటుంబమేనని ఆమె ఆరోపించారు. ఆ పార్టీ దగ్గర ప్రస్తుతం అధికారం మాత్రమే లేదని, కానీ కోట్లాది రూపాయలు ఉన్నాయని ఆమె ఆరోపించారు. అధికారం ఉంటేనే ప్రజల్లో ఉంటామని, లేకపోతే బయటకే రావొద్దని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారని ఆమె విమర్శించారు. దీక్షా దివస్ పేరుతో బీఆర్ఎస్ చేస్తున్న డ్రామాలను తెలంగాణ ప్రజలు విశ్వసించరని ఆమె స్పష్టం చేశారు.

# ఎర్రకోట నిందితులకు 10రోజులు కస్టడీ

ఎర్రకోట పేలుడు కేసులో అరెస్టైన ముగ్గురు వైద్యులు, మత ప్రచారకుడికి ఢిల్లీ కోర్టు 10 రోజుల జ్యూడిషియల్ కస్టడీ విధించింది. ఈ ఆత్మాహుతి పేలుడుకు పాల్పడిన వ్యక్తితో సంబంధాలున్న వైద్యులు– ముజమ్మిల్ గనయీ, అదీల్ రథెర్, షహీనా సయీద్‌లనుబీ ఇర్ఫాన్ అహ్మన్ వగాయ్ అనే మత ప్రబోధకుడిని ప్రిన్సిపల్, సెషన్స్ జడ్జి అంజు బజాజ్ చంద్నా ముందు హాజరుపరిచారు. దీనిపై విచారణ చేపట్టిన జడ్జీ వారిని 10 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి అప్పగిస్తూ ఢిల్లీలోని న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. అంతకుముందు డాక్టర్లు ముజమ్మిల్ గనాయి, అదీల్ రాథర్, షాహీనా సయీద్‌తో పాటు మౌల్వీ ఇర్ఫాన్ అహ్మద్ వాగేయ్‌ను జమ్మూకశ్మీర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత వీరిని జాతీయ దర్యాప్తు సంస్థ (%చీ×ూ%) కస్టడీలోకి తీసుకుంది. ఆ నలుగురు కూడా ఎర్రకోట పేలుడు కుట్రలో ప్రముఖ పాత్ర పోషించినట్టు కేంద్ర ఏజెన్సీ పేర్కొంది. ఇప్పటివరకు ఈ కేసులో ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు %చీ×ూ% తెలిపింది. "ఆత్మాహుతి బాంబు దాడికి సంబంధించి వివిధ ఆధారాల కోసం ఏజెన్సీ అన్వేషణ కొనసాగిస్తోంది. ఈ దారుణ దాడిలో పాల్గొన్న ఇతరులను గుర్తించడానికి సంబంధిత పోలీసు దళాలతో సమన్వయంతో రాష్ట్రాల్లో సోదాలు నిర్వహిస్తోంది." అని %చీ×ూ% ఒక ప్రకటనలో తెలిపింది.

**అల్ ఫలా వర్సిటీలో రూ.18 లక్షలు స్వాధీనం!**

మరోవైపు ఢిల్లీ ఎర్రకోట వద్ద పేలుడు కేసులో తవ్వేకొద్దీ విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో కీలక నిందితురాలైన షాహీన్ షహీద్ గదిలో 18 లక్షల రూపాయల నగదు లభ్యమైనట్లు జాతీయ మీడియా వర్గాలు తెలిపాయి.

కేసు దర్యాప్తులో భాగంగా అల్ ఫలా యునివర్సిటీలో జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు సోదాలు చేశారు. షాహీన్ సమక్షంలో ఆమె నివసించిన రూమ్ నెంబర్ 22తో పాటు క్యాబిన్, ఆమె బోధించిన తరగతి గదులను పరిశీలించారు. ఈ క్రమంలోనే ఓ ప్లాస్టిక్ కవర్‌లో దాచిన 18 లక్షల రూపాయల నగదును అధికారులు గుర్తించినట్లుగా తెలుస్తోంది. ఈ నగదు మొత్తాన్ని వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కార్యకలాపాల కోసమే దాచినట్లుగా తెలుస్తోందని మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఎన్ఐఏ అధికారులు ఈ నిధుల మూలాల కోసం అన్వేషణ మొదలుపెట్టారు. ఈ క్రమంలో షాహీన్ ఎవరెవరినీ సంప్రదించిందనే అంశంపైనా దృష్టి సారించారు. తద్వారా ఈ పూర్తి ఉగ్ర నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు యత్నిస్తున్నారు.

# అగ్ని గుండమై భగ భగ మండిన రోజు.. ఆ రోజు : కేటీఆర్

నాలుగు దిక్కులు ఏకమై ఊరువాడ ఉగ్రరూతలూగింది ఆ దీక్ష సందర్భంగా. పల్లెలు పట్టణాలు పరవళ్లుతొక్కినయి. ఉద్యమ కెరటాలై ఎగిసిపడినయి మన యూనివర్సిటీలు, మన విద్యార్థి బృందాలు. మడి దున్నె రైతు, బడికెళ్లె విద్యార్థి, కార్మికుడు, కార్యాలయంలో ఉద్యోగి, నల్లకోటు వేసుకున్న లాయర్లు, తెల్లకోటు వేసుకున్న డాక్టర్లు, కలం పట్టిన జర్నలిస్టులు, దేశ విదేశాల్లోని ఎన్ఆర్ఐలు విజృంబించి రోడ్లమీదికొచ్చి బిడ్డా మా తెలంగాణ మాకియ్యి అని బరిగీసి కోట్లాడిన ఒక ఉత్కృష్టమైన సందర్భం ఆనాటి కేసీఆర్ నిరాహార దీక్ష. ఒక బక్క పలుచని యోధుడు ఉక్కు కల్పంతో..మహా ఋషిలా తపస్సు చేస్తూ.. ఎవ్వరి మాటా వినకుండా మరణం అంచుల్లోకి పోతుంటే అగ్ని గుండమై భగ భగ మండిన రోజు నవంబర్ 29, 2009. దీక్షా – దివస్ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మాట్లాడిన మాటలు నవంబర్ 29, 2009 ఉద్యమ ప్రస్థానంలో ఒక ఉజ్వల దృశ్యం. సావు నోట్లో తలపెట్టిన ఒక సాహసి సాహసం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ శవయాత్రనా.. తెలంగాణ జైత్ర యాత్రనా.. అంటూ ఒక మహానాయకుడు గర్జించిన రోజు నవంబర్ 29, 2009. ఒక నినాదం.. సమరనాదం యావత్ జాతిని ఏకం చేసింది. పోరాట సముద్రం పోటెత్తి సునామి సృష్టించిన రోజులు ఆ పదకొండు రోజులు. అగ్నిపర్వతం బద్దలైనట్టు.. భూకంపం పుట్టినట్టు.. పెను తుపాను తీరాన్ని తాకినట్టు తెలంగాణ ఉద్యమ శిఖరం శిగమూగింది ఆనాడు. ముక్కోటి గొంతులు ఒక్కటై.. నాలుగు దిక్కులు ఏకమై ఊరువాడ ఉగ్రరూతలూగింది ఆ దీక్ష సందర్భంగా. పల్లెలు పట్టణాలు పరవళ్లుతొక్కినయి.

ఉద్యమ కెరటాలై ఎగిసిపడినయి మన యూనివర్సిటీలు, మన విద్యార్థి బృందాలు. మడి దున్నె రైతు, బడికెళ్లె విద్యార్థి, కారానాలో కార్మికుడు, కార్యాలయంలో ఉద్యోగి, నల్లకోటు వేసుకున్న లాయర్లు, తెల్లకోటు వేసుకున్న డాక్టర్లు, కలం పట్టిన జర్నలిస్టులు, దేశ విదేశాల్లోని ఎన్ఆర్ఐలు విజృంబించి రోడ్లమీదికొచ్చి బిడ్డా మా తెలంగాణ మాకియ్యి అని బరిగీసి కోట్లాడిన ఒక ఉత్కృష్టమైన సందర్భం ఆనాటి కేసీఆర్ నిరాహార దీక్ష. ఒక బక్క పలుచని యోధుడు ఉక్కు కల్పంతో..మహా ఋషిలా తపస్సు చేస్తూ.. ఎవ్వరి మాటా వినకుండా మరణం అంచుల్లోకి పోతుంటే అగ్ని గుండమై భగ భగ మండిన రోజు నవంబర్ 29, 2009. దీక్షా – దివస్ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మాట్లాడిన మాటలు

# తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు.. ముగిసిన మొదటి విడత నామినేషన్లు

తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల మొదటి దశకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ గడువు ఈరోజు సాయంత్రంతో ముగిసింది. మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలకు, 37,440 వార్డులకు నామినేషన్లు స్వీకరించారు. ఆదివారం నామినేషన్ల పరిశీలన ఉంటుందని, అదే రోజు చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలు వెల్లడిస్తారని అధికారులు తెలిపారు. సోమవారం అప్పీలు స్వీకరణ, డిసెంబర్ 2న అప్పీళ్ల పరిష్కారం ఉంటుందని పేర్కొన్నారు.డిసెంబర్ 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తారు. వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతాయని అధికారులు తెలిపారు. రేపటి నుండి డిసెంబర్ 2 వరకు రెండవ విడత ఎన్నికల నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండవ విడతలో 193 మండలాల్లోని 4,333 పంచాయతీలకు, 38,350 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.

# తొర్రూర్ వికాస్ పాఠశాలలో వెజిటేబుల్ కార్వింగ్ డే వేడుకలు



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (పస్తం సాంబ) నవంబర్ 29**తొర్రూర్ పట్టణంలోని వికాస్ పాఠశాలలో శనివారం వెజిటేబుల్ కార్వింగ్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులు అనేక రకాల కూరగాయలను మొసలి, వినాయకుడు,పుట్టగొడుగులు,ఎడ్ల బండి, విమానం, పూల మొక్కలు ఎలుక, కుందేలు, ఫ్లవర్ బాస్కెట్ వివిధ రకాల పుష్పాలు వంటి అనేక ఆకృతులను తయారు చేసి ప్రదర్శించారు.ప్రదర్శించిన కూరగాయల యొక్క ప్రాముఖ్యత,వాటిలో ఉండే విటమిన్స్, మినరల్స్ ని చక్కగా వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ.విద్యార్థులలో ఆరోగ్యకరమైన అంశాల పట్ల అవగాహన కల్పించడం, సృజనాత్మకతను వెలికి తీయడానికి మా పాఠశాలలో నిరంతర కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కేవీ రెడ్డి,శ్రీలత, ప్రిన్సిపాల్ వేణుమాధవ్, నాగరాజు,వైస్ ప్రిన్సిపల్ రాజు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ దీక్ష దివస్ కార్యక్రమం లో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య



పెద్దవంగర నవంబర్ 29 (తొలి అక్షరం )మండలం లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యలయం లో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడిన మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ పోతే నా ప్రాణం వస్తే నా తెలంగాణ ఇగ ఎట్లైతే గట్ల చలో దేఖ్ లేంగే అని మొండి ధైర్యంతో బాపు బైలెల్లిన క్షణాలులి నాడు తెలంగాణకై కొట్లాడి 13 రోజులు అమరానీహార దీక్ష చేసి తెలంగాణ సాధించుకున్నాం నేడు మాది తెలంగాణ రాష్ట్రం అని గర్వంగా చెప్పుకుంటున్న ప్రతి తెలంగాణ బిడ్డ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం కేసీఆర్ త్యాగాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉంది.2009 నవంబర్ 29 పోరు గడ్డపై నిలబడి తెలంగాణ తరపున కేసీఆర్ చేసిన ఆమ రణం'ఒక్క పిలుపుతో కేసీఆర్ వెంట నడిచిన తెలంగాణ జన సైన్యం.. ముక్కోటి తెలంగాణ బిడ్డల ఆకాంక్షలే ఆయన కవచంపోరు భూమిలో మరణానికి ఎదురు వెళ్లిన కేసీఆర్ మొండి ధైర్యం.అనీ అన్నారు

## రాజుల కొత్తపల్లి ఎన్నికలు నిర్మలంగా జరగాలి

### టి ఆర్ పి రాష్ట్ర యువ నాయకుడు వరిపెల్లి అనిల్



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 29**నెల్లికుదురు మండల కేంద్రంలోనిరాజులకొత్తపల్లి గ్రామంలో జరగనున్న సర్పంచ్ ఎన్నికలు ప్రజాస్వామ్య ప్రతిష్టను నిలబెట్టే విధంగా జరగాలని టీ ఆర్ పి రాష్ట్ర యువ నాయకుడు వరిపెల్లి అనిల్ కుమార్ స్పష్టం చేశారు.అనిల్ కుమార్ మాట్లాడుతూ "మన గ్రామ భవిష్యత్‌ను నిర్ణయించే ఈ ఎన్నికలు స్వచ్ఛంగా, పారదర్శకంగా సాగాలి. ఎన్నికల నియమాలను అతిక్రమించి డబ్బు, మద్యం ద్వారా ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలపై ఎలాంటి రాజీపడని చర్యలు మాత్రమే ఉంటాయి" అంటూ హెచ్చరించారు.సమాజం ఆరోగ్యానికి స్వచ్ఛమైన ఎన్నికలు కీలకమని, ప్రతి అభ్యర్థి ప్రచారం ఎన్నికల నియమాల ప్రకారం సాగాలని సూచించారు. అక్రమాలకు గ్రామంలో తావులేకుండా యువత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు."మద్యం, డబ్బు ప్రభావం లేకుండా నిజమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనంగా రాజులకొత్తపల్లి నిలవాలి. ఈ లక్ష్య సాధనలో గ్రామ ప్రజల, యువత భాగస్వామ్యం అత్యంత ముఖ్యం" అని వరిపెల్లి అనిల్ కుమార్ పేర్కొన్నారు.

## సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి .నారాయణరెడ్డి స్పష్టం



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 29** రంగారెడ్డి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ నందు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సర్పంచ్ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. జిల్లా ప్రజలు, పిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

# తీరనిలోటు మాచర్ల శ్రీనివాస్ సేవలు చిరస్మరణీయం - డా. మంగళ పెల్లి హుస్సేన్





**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 29** అమ్మాపురం గ్రామానికి చెందిన ప్రముఖ కానుక రిపోర్టర్ గౌడ సంఘం నాయకులు, మానవ హక్కుల న్యాయ సేవా సంఘం నేత మాచర్ల శ్రీనివాస్ మరణం స్థానిక సమాజానికి, జర్నలిజం రంగానికి తీరని లోటని హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.శ్రీనివాస్ సంతాప దినాన్ని పురస్కరించుకొని, శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డు విశ్రాంతి భవనం దగ్గర సంతాప సభ నిర్వహించారు.డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ మాచర్ల శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.శ్రీనివాస్ జర్నలిస్టుగా, గౌడ సంఘం నాయకుడిగా, మానవ హక్కుల కోసం కృషి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు . నిస్వార్థంగా ఆయన చేసిన సేవలు, పేద ప్రజల పక్షాన నిలిచిన తీరు చిరస్మరణీయమని కొనియాడారు. జర్నలిస్టులతో కలిసి ఆయన శ్రీనివాస్‌కు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సంతాప కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ %ు% ఐజేయు సభ్యులు: దూలం శ్రీనివాస్,డిజిటల్ మీడియా అధ్యక్షులు వెంకటేశ్వర్లు,హ్యూమన్ రైట్స్ డివిజన్ కమిటీ సభ్యులు కొండ్లె ఉమేష్,హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కమిటీ సభ్యులు: దేశగాని అశోక్ గౌడ్,హ్యూమన్ రైట్స్ జిల్లా కమిటీ సభ్యులు వీరస్వామి, నరేష్, మహేష్. తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు వేల్పూరి పూర్ణచందర్,పస్తం సాంబ, అమీర్, కిషన్, రాజేందర్, కృష్ణ రెడ్డి, రాజు, యాదగిరి, బూరుగు శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు

# సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలి





**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 29** సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలని లయన్స్ క్లబ్ జీఎల్ టి కోఆర్డినేటర్ డాక్టర్ వేలూరు శారద అన్నారు.సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ వజినపల్లి దీప,అనిల్ కుమార్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా దంపతుల సహకారంతో తొర్రూర్ డివిజన్ కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 130 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, స్కేలు పంపిణీ చేశారు.కస్తూర్బా పాఠశాలలో సాంస్కృతిక నృత్య ప్రదర్శన పొందుతున్న ఆరుగురు విద్యార్థినీలకు రూ. 6 వేల విలువగల పట్టు చీరలను పంపిణీ చేశారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి తో కలిసి అన్న ప్రసాద వితరణ చేపట్టారు.లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వినాయక ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థినీల ఆరోగ్య పరీక్షల కోసం రూ.5 వేల విలువగల పరికరాలను అందజేశారు.ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ సేవా తరుణి ఆధ్వర్యంలో అద్భుతమైన సేవలను అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవిరెడ్డి నేతృత్వంలో కార్యవర్గ ప్రతినిధులంతా నిర్వహిస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు. వివాహ వార్షికోత్సవం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవాతరుని ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని, దానికి స్థానికులు చేయూతనందిస్తున్నారని తెలిపారు. ప్రజా సేవ చేసే వారికి స్థానికులు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ దామెర సరేష్, క్యాబినెట్ నెంబర్ డాక్టర్ నాగవాణి, కోశాధికారి వేముల మంజుల, ప్రతినిధులు తల్లాడ హీరదర్, బిజ్జాల సోమయ్య,రేవూరి శ్రీనివాస్, ధరావత్ విమల,రేణుక దేవి,చలువాది సత్యనారాయణ,అనుపమ వంశీ ఉమారెడ్డి,వినయ్, మౌనిక, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి





### -టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి
### -ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 29**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని టిపిసిసి ఉపాధ్యక్షురాలు,పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.
మండలంలోని వెల్లికట్ట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి బందు రవి, మాజీ ప్రధాన కార్యదర్శి యాకయ్యతో పాటు 10మంది బిఆర్ఎస్ నాయకులు,గోపల గిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ధర్మారపు యాకయ్య, బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వెంకన్న, మాజీ వార్డు సభ్యులు ధర్మారపు మహేష్, ధర్మారపు నరేష్, యాకూబ్ పాషా, మహిళ నాయకురాలు ధర్మారపు విజయ, అనూష, హచ్చు తండా గ్రామానికి చెందిన టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ బానోత్ బిక్షపతి లతోపాటు100మందికి పైగా బీఆర్ఎస్ నాయకులు హస్తం గూటికి చేరారు.చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి మరింత పరుగులు పెట్టాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలనే ఉద్దేశంతో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరడం స్వాగతించదగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 23 నెలల్లో చేపట్టిన అభివృద్ధి పనులే పంచాయతీ ఎన్నికల్లో తమకు అంతులేని బలాన్ని ఇస్తాయని అన్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మాత్రమే కాకుండా చెప్పని అనేక అంశాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితమే బీఆర్ఎస్ పతనానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు.పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులు అఖండ విజయం సాధిస్తారని తెలిపారు. అంకిత కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు అంకిత భావంతో కృషి చేయాలని, గ్రామాలను అభివృద్ధి పరచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ముత్తినేని సోమేశ్వరరావు,కాంగ్రెస్ సీనియర్ ఎన్ ప్రవీణ్ రావు, గంజి విజయపాల్ రెడ్డి, ఆయా గ్రామ అధ్యక్షుడు దేవేందర్ రాజు, బానోత్ శ్రీనివాస్ నాయక్, చింతకుంట లక్ష్మణ్,నాయకులు ఎక్కటి పెద్ద నాగిరెడ్డి,వాసు రెడ్డి, మహబూబ్ రెడ్డి,కర్ర కరుణాకర్ రెడ్డి,దేశగాని బిక్షపతి,వీరమనేని రమేష్,బానోత్ వీరన్న నాయక్,అమర్ సింగ్, పాండ్యా,బుజ్జమ్మ,పెద్ద వీరన్న, బాలు తదితరులు పాల్గొన్నారు.

# నేటినుండి 30. 11.2025 నుంచి 2. 12.2025 వరకు గ్రామపంచాయతీ ఎలక్షన్ నామినేషన్ల స్వీకరణ

### నామినేషన్ సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఎస్ ఐ ప్రమోదుకుమార్



పెద్దవంగర నవంబర్ 29 (తొలి అక్షరం)మండలం లోని గ్రామపంచాయతి సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సందర్భంగా ఎస్ ఐ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ నామినేషన్ సెంటర్ లొ ఇద్దరికీ మించి ఎక్కువ మంది నామినేషన్ సెంటర్ల వద్ద గుమి కూడా రాదు నామినేషన్ సెంటర్ ల వద్దా100 మీటర్ లైన్ ఉంటుంది.కావున ఆ లైన్ దాటి ఎక్కువ మంది నామినేషన్ సెంటర్ వద్దకు రాకూడదు.నామినేషన్ చేయడానికి వచ్చే అభ్యర్థితో పాటు కేవలం ఇద్దరిని మాత్రమే నామినేషన్ సెంటర్ లోపలికి అనుమతి చేయబడుతుంది. కావున నామినేషన్ చేయడానికి వచ్చే అభ్యర్థులు దీన్ని దృష్టిలో పెట్టుకొని డ్యూటీలో ఉన్న పోలీసులకు సహకరించాలి. సాయంత్రం 5 దాటిన తర్వాత నామినేషన్ సెంటర్ లోపలికి అనుమతించబడదు, కావున నామినేషన్ చేసే అభ్యర్థులు ఐదు లోపే లోపలికి వెళ్లగలరు.నామినేషన్ వేసే క్రమంలో డ్యూటీలో ఉన్న సిబ్బందిపై ఏ విధమైన చెడు ప్రవర్తన ఉంటే వారి పైన కఠినమైన చట్టపర చర్యలు తీసుకుంటాము.అనీ వేలేకరుల సమావేశం మాట్లాడినారు

## తూతు మంత్రముగా సాగిన దివ్యాంగుల ఆటల పోటీలు. సమాచారం ఇవ్వని అధికారులు.



**తొలి అక్షరం మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 29.** దివ్యాంగుల ఆటల పోటీలు తూతు మంత్రముగా నిర్వహించి చేతులు దులుపుకున్నారని దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు వరే బాలకృష్ణ విమర్శించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో దివ్యాంగులకు వికలాంగుల ఆటల నిర్వహించారు. దివ్యాంగుల ఆటల పోటీల పోటీలు సమాచారాన్ని అధికారులు ఇవ్వలేదని ఆయన తెలిపారు. జిల్లాలో సుమారుగా 2000 మంది దివ్యాంగులు ఉండగా కేవలం 200 మంది దివ్యాంగులు కూడా ఆటల పోటీల్లో పాల్గొనలేదని తెలిపారు. ఈ పరిస్థితికి జిల్లా అధికారి డి డబ్ల్యు ఓ, అధికారులే తీరే ఈ పరిస్థితికి కారణమని అన్నారు. దివ్యాంగుల ఆటల పోటీల సమాచారమే తెలుపని వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోటీల నిర్వహించే అధికారుల ముందు తమ నిరసన తెలియజేసినట్టు తెలిపారు.నిరసన తెలియజేసిన వారిలో దివ్యాంగుల నాయకులు రణం గౌరమ్మ, సారయ్య, ప్రభాకర్, సతీష్, వెంకన్న, సలీం,మధు,సుధాకర్, రవి, రాంబాబు, తదితరులు ఉన్నారు.

## నేటినుండి 30. 11.2025 నుంచి 2. 12.2025 వరకు గ్రామపంచాయతీ ఎలక్షన్ నామినేషన్ల స్వీకరణ నామినేషన్ సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది..ఎలక్షన్ నియమ నిబంధనలు ఉలన్గిస్తే తప్పవు కఠిన చర్యలు.. ఎస్సై ఎస్ కృష్ణయ్య




**తొలి అక్షరం/మాడుగులపల్లి/నవంబర్ 29 :** మండలం లోని గ్రామపంచాయతి సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సందర్బంగా ఎస్ఐ కృష్ణయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నామినేషన్ సెంటర్ లో ఇద్దరికీ మించి ఎక్కువ మంది నామినేషన్ సెంటర్ల వద్ద గుంపులు గుంపులుగా ఉండ రాదు నామినేషన్ సెంటర్ ల వద్దా 100 మీటర్ లైన్ ఉంటుంది. కావున ఆ లైన్ దాటి ఎక్కువ మంది నామినేషన్ సెంటర్ వద్దకు రాకూడదు. నామినేషన్ చేయడానికి వచ్చే అభ్యర్థితో పాటు కేవలం ఇద్దరిని మాత్రమే నామినేషన్ సెంటర్ లోపలికి అనుమతి చేయబడుతుంది. కావున నామినేషన్ చేయడానికి వచ్చే అభ్యర్థులు దీన్ని దృష్టిలో పెట్టుకొని డ్యూటీలో ఉన్న పోలీసు సిబ్బందికి సహకరించాలి. సాయంత్రం 5 దాటిన తర్వాత నామినేషన్ సెంటర్ లోపలికి అనుమతించబడదు, కావున నామినేషన్ చేసే అభ్యర్థులు ఐదు లోపే లోపలికి వెళ్లగలరు.నామినేషన్ వేసే క్రమంలో డ్యూటీలో ఉన్న సిబ్బందిపై ఏ విధమైన నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే వారి పైన కఠినమైన చట్టపర చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మీడియా సెంటర్, ఏంసి ఏంసి, కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ ప్రారంభించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్,

**కంట్రోల్ రూమ్ నెంబర్ - 9100817108**



**తొలి అక్షరం మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 29.**గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్,లను, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 24 గంటలు పని చేసే కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ ను పరిశీలించి అధికారులతో మాట్లాడారు.ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా.. మీడియా లో ఫేక్ న్యూస్ ప్రసారమైన, ఓటర్లు ఏదైనా సందేహాల నివృత్తికి, సమాచారం కోసం సంప్రదించిన వెంటనే స్పందించాలని చెప్పారు.ఎన్నికల ఫిర్యాదుల ఉంటే ప్రజలు కంట్రోల్ రూం నెంబర్ 9100817108 అందుబాటులో ఫోన్ చేసి చెప్పవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఓ వెంకటేశ్వర్లు,డిపిఓ హరిప్రసాద్, డి పి ఆర్ ఓ పి.రాజేంద్ర ప్రసాద్, డివిజనల్ పంచాయతీ అధికారులు స్వరూప, పుల్లారావు ఏంసిఏంసి సభ్యులు ఏం.ఏ.ఫిరోజ్, కె.రాము, సిబ్బంది విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి మండలంలో ఎన్నికల అలర్ట్ ఎన్నికల వేళ 144 సెక్షన్ అమల్లోకి - " ఎస్సై కరుణాకర్ హెచ్చరిక

### -తొలి విడత ఎన్నికల ముందు నుంచే ఇనుగుర్తి పోలీసుల కఠిన నిఘా

### -ఆదేశాలు అతిక్రమిస్తే వెంటనే కేసులు -ఎస్సై కరుణాకర్



**ఇనుగుర్తి తొలి అక్షరం నవంబర్ 29**ఇనుగుర్తి మండలంలో తొలి విడత స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకుని 144 సెక్షన్ అమల్లోకి తెచ్చామని ఎస్సై కరుణాకర్ తెలిపారు. జనాలు ఎట్టి పరిస్థితుల్లోనూ గుంపులుగా తిరగరాదని కఠినంగా సూచించారు.స్సై కరుణాకర్ మాట్లాడుతూ, "ఎన్నికల సమయంలో ఎవరు గుంపులుగా చేరినా, ఉద్రిక్తతకు దారితీసే కార్యకలాపాలు చేసినా ఎలాంటి మినహాయింపులూ ఉండవు. వెంటనే కేసులు నమోదు చేస్తాము. ప్రజలు చట్టాన్ని గౌరవించి పోలీసులు ఇచ్చిన ఆదేశాలను పాటించాలి" అని హెచ్చరించారు.మండలమంతా పోలీస్ పహారాలు పెంచినట్టు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో నిఘా బృందాలు పనిచేస్తున్నాయని, ఎన్నికలు పూర్తయ్యే వరకు కట్టుదిట్టమైన బందోబస్తు కొనసాగుతుందని ఎస్సై కరుణాకర్ స్పష్టం చేశారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు





### -ఎస్సై జి. ఉపేందర్ హెచ్చరిక
### -గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్లు
### -సీఐ గణేష్ ఆధ్వర్యంలో కేంద్రాల సందర్శన

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సొంబ పస్తం),నవంబర్29:** గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్ల స్వీకరణ నేటి నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో, తొర్రూరు డివిజన్‌లో పోలీసు యంత్రాంగం భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేసింది.నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు వీలుగా అన్ని కేంద్రాల వద్ద తగిన బందోబస్తును ఏర్పాటు చేశారు.శనివారం తొర్రూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) గణేష్ ఆధ్వర్యంలో అన్ని నామినేషన్ సెంటర్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఎన్నికల నిబంధనలను పాటించేలా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా తొర్రూరు సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) జి. ఉపేందర్ మాట్లాడుతూ....నామినేషన్ కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణ కోసం కఠిన నిబంధనలు అమలులో ఉంటాయని స్పష్టం చేశారు. అభ్యర్థులు, వారి మద్దతుదారులు తప్పనిసరిగా సహకరించాలని కోరారు.సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు నామినేషన్ సెంటర్ల వద్ద ఈ సెక్షన్ అమలులో ఉన్నందున, ఎవరూ కూడా గుమికూడడం గానీ, ర్యాలీలు తీయడం గానీ చేయరాదు అని అన్నారు.నామినేషన్ పత్రాలు సమర్పించడానికి పోటీ చేయు అభ్యర్థి, అతన్ని బలపరిచే ఇద్దరు వ్యక్తులు మాత్రమే సెంటర్ వద్దకు రావాలి అని సూచించారు.నామినేషన్ సెంటర్ వద్దకు 200 మీటర్ల లైను వరకు కూడా ఎటువంటి వాహనాలను నిలపరాదు అని హెచ్చరించారు.

ఈ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పోటీ చేసే అభ్యర్థులు ఈ నియమాలను పాటిస్తూ, నామినేషన్ల ప్రక్రియకు సహకరించాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

# ఘనంగా డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ జన్మదిన వేడుకలు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),నవంబర్29:**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఎనుమాముల ఇందిరమ్మ కాలనీ ఫేస్-1, ముసలమ్మకుంట గ్రామంలో డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందిరమ్మ కాలనీ ఫేస్%-%1 అధ్యక్షుడు సంతోష్, నరేందర్ చారి, శివపటేల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సయ్యద్ ఇంతియాజ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, స్థానిక ప్రజలకు పండ్లను సయ్యద్ ఇంతియాజ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజాసేవే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలతో కలిసి ముందుకు సాగడమే తన ఆనందమని పేర్కొన్నారు.అలాగే పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు, పిల్లలు ఈ వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకులు ఠాగూర్ సంధ్యారాణి,తాటి సమ్మక్క,కుంభం స్వరూప,ఝాన్సీ బింగి స్వప్న, క్యాతం లక్ష్మీ,స్వరూప మహబూబ్ తో పాటు బింగి రమేష్, గుగులోతు వెంకన్న,నూతి రాజు కుమార్, చౌడోజు సందీప్,ఠాగూర్ రఘువీర్ సింగ్, ఊరుకొండ రవి,క్యాతం రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణపై సమగ్ర శిక్షణ

### - పారదర్శక ఎన్నికల కోసం
### దిశానిర్దేశం చేసిన తొర్రూరు ఆర్డీఓ



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో,తొర్రూరు ప్రతినిధి(సొంబ పస్తం),నవంబర్29:** గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిష్పక్షపాతంగా నిర్వహించే లక్ష్యంతో శనివారం తొర్రూరులో రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు,గ్రామ పంచాయతీ ఆఫీసర్లు లకు ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు.

ఈ ముఖ్యమైన శిక్షణ కార్యక్రమానికి ఆర్డీఓ ముఖ్యఅతిథిగా విచ్చేసి అధికారులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఆర్డీఓ తమ ప్రసంగంలో ఎన్నికల సిబ్బంది పాత్ర, బాధ్యతలను వివరిస్తూ, ఎన్నికల కోడ్ ను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.పోలింగ్ రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బ్యాలెట్ పత్రాల నిర్వహణ మరియు భద్రతా ప్రమాణాలపై వివరించారు.లెక్కింపు సమయంలో పాటించాల్సిన నియమాలు, ఫలితాల ప్రకటనలో పారదర్శకత. ప్రతి అధికారి తమ విధులను పూర్తి అంకితభావంతో, నిబంధనలకు అనుగుణంగా నిర్వర్తించడం ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియ బలోపేతం అవుతుందని ఆర్డీఓ నొక్కి చెప్పారు.ఈ శిక్షణ ద్వారా ఎన్నికల నిర్వహణ సిబ్బంది ఎన్నికల సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధమయ్యారు.

# పోలీస్ కిష్టయ్య జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి

### తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్.
### పోలీస్ కిష్టయ్య ను ప్రభుత్వాలు మరచాయి
### ప్రభుత్వాల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న ముదిరాజ్ సమన్వయ సమితి చైర్మన్,సభ్యులు





**తొలి అక్షరం/షాద్ నగర్,నవంబర్ 29** నాటి నుండి నేటి వరకు ముదిరాజ్ జాతికి అడుగడుగునా అన్యాయం జరుగుతుందని,ఇకనైనా ప్రభుత్వాలు మా అభివృద్ధి,సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేసి భారీగా నిధులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు తెలంగాణ ముదిరాజ్ సమన్వయ సమితి చైర్మన్ చొప్పరి శంకర్ ముదిరాజ్...శుక్రవారం ఏబీ కాంప్లెక్స్ హాల్ లో ముదిరాజ్ సమన్వయ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ,,,సంఘాల కంటే సమన్వయం ముఖ్యంగా ఉంటేనే మన హక్కులు సాధించుకోవచ్చని పిలుపు నిచ్చారు... ఒకే ఎమ్మెల్యే,ఒకే ఎమ్మెల్సీ ఉండటం వల్ల ముదిరాజ్ జాతీకి అన్యాయం జరుగుతుందని అన్నారు.రాజకీయంగా ఎదగాలంటే అవకాశం ఉన్న ప్రతి చోటా ఇతర వర్గాలతో కలసి నామినేషన్ వేయాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు కోల్పోయిన తొలి అమరుడు పోలీస్ కిష్టన్న అని మరోసారి గుర్తు చేశారు.పోలీస్ కిష్టయ్య జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వమే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాజకీయాలకు,పార్టీలకు అతీతంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.అన్ని రకాలుగా ముదిరాజ్ లు అన్యాయం అయ్యాయారని,అందుకు ఇప్పటికైనా ముదిరాజ్ లు ఐకమత్యంగా ఉండాలంటే ఇకనైనా కలసి రావాలని కోరారు.అనంతరం అందే బాబయ్య మాట్లాడుతూ,,, నిధులు లేకుంటే జాతీ అభివృద్ధి కాదు, ముదిరాజ్ బిడ్డలు ఎదగరని అన్నారు.మా జాతీ అభివృద్ధి కావాలన్నా,విద్య,వైద్యం,వ్యాపారపరంగా మరింత అభివృద్ధి కావాలంటే ప్రభుత్వాలు ముదిరాజ్ ల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు.ముఖ్యంగా మా జాతీ రత్నం ముద్దు బిడ్డ పండుగల సాయన్న ముదిరాజ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసేలా ప్రభుత్వమే చొరవ తీసుకోవాలని కోరారు.అలాగే తెలంగాణ రాష్ట్రం కోసం అమరుడైన పోలీస్ కిష్టయ్య జయంతి,వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వమే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్, అందె బాబాయ్య ముదిరాజ్, ఉప్పరి నారాయణ ముదిరాజ్, గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్, డాక్టర్ రెడ్డబొయిన వినోద్ కుమార్ ముదిరాజ్, రావుల రాజశేఖర్ ముదిరాజ్, భీమ లక్ష్మణ్ ముదిరాజ్, డాక్టర్ల మద్దెల సంతోష్ ముదిరాజ్, డాక్టర్ మొగిలి యాదగిరి ముదిరాజ్, సైలేంద్ర శివయ్య ముదిరాజ్, నూతి చలపతి ముదిరాజ్, బొబ్బరగొని రాజు ముదిరాజ్, బయ్యా వెంకటస్వామి ముదిరాజ్, తదితరులు ఉన్నారు.

### గ్రామాభివృద్దె లక్ష్యం
### గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా
### ఆశీర్వదించండి
### సర్పంచ్ పోటీలో కందిమల్ల గోపాల్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 29:**మండలంలోని నీర్నెముల గ్రామ సర్పంచ్ స్థానానికి కందిమల్ల గోపాల్ రెడ్డి బరిలో దిగారు. గోపాల్ రెడ్డి కి గ్రామంలోని సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అన్నీ తెలుసు అంటున్నారు. గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని అయన అన్నారు. గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ, పారదర్శక పాలనతో నీర్నెముల గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. విద్య, వైద్యం,తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిలైట్లు, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల దిశగా కృషి చేస్తానని అయన పేర్కొన్నారు. పార్టీలకతీతంగా, కుల మతాలకతీతంగా గ్రామ ప్రజల మద్దతు లభిస్తే గ్రామ అభివృద్ధికి నూతన శకం ప్రారంభమవుతుందని కందిమళ్ళ గోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## నీర్నెముల సర్పంచ్ అభ్యర్థిగా బోయిని. ఆనంద్



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 29:**నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికై ఆరాటపడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్య ఉంది అని చెప్తే ఎలాంటి లాభాన్ని ఆశించకుండా పనిచేసే నిస్వార్థ నాయకుడిగా పేరున్న జననాయకుడు బోయిని ఆనంద్ నీర్నెముల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయుచున్నారు గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి దిశగా అడుగులు వేపిస్తూ నిస్వార్థంగా సేవ చేస్తానని తెలిపారు కావున ఆదరించి ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరుతున్నాము

## అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన కేంద్ర మంత్రి



భద్రకాళీ దేవస్థానాన్నికేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి గంగపురం కిషన్ రెడ్డి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రికి ఆలయ ధర్మకర్తలు ఓరుగంటి పూర్ణచందర్,మోతుకూరి మయూరి రామేశ్వర్ రావు,నార్ల సుగుణ,జారతి వెంకటేశ్వర్లు,బింగి సతీశ్,అనంతుల శ్రీనివాస్,మూగ శ్రీనివాస్ రావు,తౌనుపునూరి వీరన్న కార్యనిర్వహణాధికారి రామల సునీత, శ్రీ భద్రకాళి శేషు, వేద విద్యార్థులు పూర్ణకుంభం,మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గోశాలలో గోవులకు గోగ్రాసం పెట్టి ఆది శంకరాచార్యులను,వల్లభ గణపతిని దర్శించిన అనంతరం అమ్మవారికి ప్రదక్షిణ చేసి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ మహా మండపంలో అర్చకులు,వేదపండితులు కిషన్ రెడ్డి కి మహదాశీర్వచనం నిర్వహించి శేష వస్త్రములు బాహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ ధర్మకర్తలు వరంగల్,కాజీపేట్ రైల్వే స్టేషన్లలో అమ్మవారి చిత్రపటము ఏర్పాటు చేయటకు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో రావు పద్మ,గంట రవికుమార్, డాక్టర్ కాళీప్రసాద్,ఎర్రబెల్లి ప్రదీప్ రావు,ఆరూరి రమేష్,మర్తినేని ధర్మా రావు, ప్రొఫెసర్ సీతారాం నాయక్ తదితరులు వున్నారు. అనంతరం ఈ రోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో ఎలెక్షన్ అబ్జర్వర్ తదితరులు వున్నారు.

### "ఓటు = శక్తి! భవిష్యత్తుని కాపాడే సమయం వచ్చేసింది!"
### సీతారాంపురం తాడూరి సంపత్
### "మాయ మాటలకు 'నో' చెప్పి, గ్రామ అభివృద్ధి కోసం జాగ్రత్తగా ఓటు వేయండి"



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 29** నెల్లికుదుర్ మండల కేంద్రంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన తాడూరి సంపత్ మాట్లాడుతూ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా నాయకుల మాటలు తరచుగా మాయాజాలంలా మారుతాయి, అందని ద్రాక్షా గుత్తులా ఉంటాయి. ప్రజలే భవిష్యత్తును నిర్ణయించాలి" అని ఆయన స్పష్టం చేశారు. తాడూరి సంపత్ వివరించారు: "డబ్బు కోసం ఓటు హక్కును అమ్మకమంచుకోకూడదు. మద్యానికి బానిసై భవిష్యత్తును మర్చిపోకు. సాన పెట్టు నీ దిమాక్ కి%% ముందుగా నుయ్యి, వెనుక గొయ్యి కండ్లు తెరిచి జాగ్రత్తగా ఓటు వేయి." "ఎన్నికల ముందు దండాలు పెడతారు, ఎన్నికల తర్వాత మంటలు పెడతారు. కానీ ప్రజల ఓటు, వారి జాగ్రత్త మాయాజాలాన్ని అడ్డగిస్తుంది, గ్రామ అభివృద్ధిని నిర్ధారిస్తుంది."తాడూరి సంపత్ పిలుపు %–% ప్రతి ఓటరు తన భవిష్యత్తును రక్షించుకోవడం, సరైన నాయకత్వాన్ని ఎంచుకోవడం, గ్రామ అభివృద్ధికి శక్తివంతమైన మార్గాన్ని నిర్ధారించడం చాలా అవసరం. "ఈ ఎన్నికలు మీ చేతుల్లో%% జాగ్రత్త, బలంతో ముందుకు సాగండి" అని ఆయన ప్రాధాన్యతతో పేర్కొన్నారు.

## తండ్రితో గొడవపడి సరిహద్దు దాటిన వ్యక్తి.. పాకిస్థాన్‌లో భారతీయుడి అరెస్టు

పాకిస్థాన్‌లోని పంజాబ్ పోలీసులు సరిహద్దులు దాటిన ఒక భారతీయుడిని అదుపులోకి తీసుకున్నారు. పొరపాటున అతడు తమ దేశంలోకి ప్రవేశించాడని వారు పేర్కొన్నారు. తండ్రితో జరిగిన వివాదం కారణంగా అతడు ఇంటి నుంచి వెళ్లిపోయి, సరిహద్దు దాటి పాకిస్థాన్‌లోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. ఈ ఘటన మూడు నెలల క్రితం చోటు చేసుకున్నప్పటికీ, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాక్ భూభాగంలోకి ప్రవేశించిన భారతీయుడిని అరెస్టు చేసినట్లు పాకిస్థాన్ అధికారులు ధృవీకరించారు. అసోంకు చెందిన 31 ఏళ్ల బీజే సింగ్ ఆగస్టు 16న పంజాబ్ సరిహద్దును దాటి తమ దేశంలోకి ప్రవేశించాడని అక్కడి అధికారులు వెల్లడించారు. సరిహద్దు ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో అతడిని అదుపులోకి తీసుకున్నట్లు వారు తెలిపారు. బీజే సింగ్ దాదాపు 100 రోజులుగా తమ ఆధీనంలో ఉన్నాడని వారు పేర్కొన్నారు. విచారణ సందర్భంగా అతడి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటంతో లాహోర్ నుంచి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాసూర్ పోలీస్ స్టేషన్‌కు అతడిని అప్పగించినట్లు అధికారులు తెలిపారు. కుటుంబ కలహాల కారణంగా తండ్రి బర్షన్ సింగ్‌తో గొడవపడి ఇంటి నుంచి బయటకు వచ్చినట్లు బాధితుడు విచారణలో వెల్లడించినట్లు సమాచారం.

# గోపాల మిత్రల గోస

### 8 నెలలుగా అందని జీతాలు
### వేతనాల కోసం ఎదురు చూపులు
### అప్పల ఊబిలో కుటుంబాలు



**తొలి అక్షరం/మాడులపల్లి/ నవంబర్ 29:** పశుసంపద అభివృద్ధి, వాటి రక్షణలో ప్రధాన భూమిక పోషించే గోపాలమి త్రలు వేతనం అందక గోస పడుతున్నారు. ఎనిమిది నెలలుగా జీతాలు రాక, జీవితం గడవక పడిగాపులు కాస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలతోపాటు రాష్ట ప్రభుత్వం నుంచి వేతనాలు అందక అప్పులు చేసి కుటుంబాలను పోషిస్తున్నారు. పశుసంపద అభివృద్ధి. రక్షణ కోసం గ్రామాల్లో పర్యటిస్తూ రైతులకు సేవలంది.స్తున్న గోపాలమిత్రలకు భరోసా కరువైంది. గోపాలమిత్రల సేవలు
జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గోపా లమిత్రలు పనిచేస్తారు. పశువులకు కృత్రిమ గర్భధారణ, పాడి పశువులకు ప్రథమ చికిత్స అందిస్తుంటారు. అలాగే నట్టల నివారణ మందులు, వాక్సినేషన్ వేయడం లాంటి పనులు. చేస్తుంటారు. పశువులకు బీమా చేయించడం, పశువైద్యుల సూచనల మేరకు పలు వైద్య సేవలు కూడా అందిస్తున్నారు.

**వేతనంలో కోత**

ప్రతి గోపాల మిత్ర నెలకు 60 నుంచి 80 పశువు లకు కృత్రిమ గర్భధారణ చేయాల్సి ఉంటుంది. దీనికి గోపాలమిత్ర ఒక్కో పశువుకి రైతుల నుంచి ప్రభుత్వం నిర్దేశించిన మొత్తాన్ని వసూలు చేసి కొంత మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాలో జమ చేస్తుం టారు. ప్రతినెలా ఆ లక్ష్యాన్ని పూర్తిచేయాల్సిందే. లేదంటే వారికి చెల్లించే వేతనంలో కోత తప్పదు. భారంగా కుటుంబ పోషణ
రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1531 మంది గోపాలమిత్ర సిబ్బంది పనిచేస్తున్నారు. వారికి ప్రభుత్వం రూ.11500 ల చొప్పున గౌరవ వేతనం అందిస్తోంది. ఆ వేతనం కూడా ప్రతినెలా అందడం లేదు. ఇప్పటికే ఎనిమిది నెలల వేతనం చెల్లించాల్సి ఉండగా రెండేళ్లుగా కేంద్రం అందించాల్సిన పారి తోషికం అందలేదు. దీంతో కుటుంబ పోషణ భారమై, ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని

**ఉద్యోగ భద్రత కల్పించాలి**

సుమారు ఎనిమిది నెలలుగా జీతాలు రాకపోవడం తో కుటుంబ పోషణ కష్టంగా మారింది. పశు సంపద అభివృద్ధి, రక్షణ కోసం ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమంలో మా పాత్ర కీలకం, ఐనా చాలీ చాలని జీతాలతో చాలా యేళ్లుగా ఇబ్బందిపడుతూ పనిచేస్తున్నాం. ఇప్పటికై వేతనాలు చెల్లించి, ఎలాంటి టార్గెట్లు లేకుండా చూడాలి. తమకు కూడా ఉద్యోగ భద్రత కల్పించాలని వాపోయారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందిం చి వేతనాలు మంజూరు చేయాలని గోపాల మిత్రలు కోరుతున్నారు..

# నైనాల బిఆర్ఎస్ అభ్యర్థినిగాయాసం సంధ్య రమేష్



### సర్పంచ్,10 వార్డ్ సభ్యులకు నామినేషన్లు..
### శ్రీరామగిరి బిఆర్ఎస్ అభ్యర్థి గా 'మద్దెల రమేష్'

తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 29మండలంలోని నైనాల భారత రాష్ట్ర సమితి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థినిగా



బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్ సతీమణి సంధ్య ను పార్టీ ప్రకటించగా శనివారం సర్పంచ్ అభ్యర్థి సంధ్య తోపాటు 10వార్డ్ లకు అభ్యర్థులు వార్డ్ సభ్యులు కోసం నామినేషన్ సమర్పించారు.

**వార్డుల వారిగా అభ్యర్థులు...**

1వ వార్డ్ ఆకుల యాకయ్య,2..గిరిశెట్టి అరుణ, ఏర్పుల సరిత,3..శివార్ల ఎలేంద్ర,4..యాసం వెంకటేశ్వర్లు,5..బొడ్డు విజయ్,6..ఆకుల వెంకటేష్,7..ఆకుల జ్యోతి,8.. ఏర్పుల శృతి,9..నారాబోయిన రమా,10వార్డ్ అభ్యర్థి గా పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ నామినేషన్ దాఖాలు చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్,ఆవుల సాయిమల్లు, దండేంపల్లి వెంకట సాయిలు, బత్తిని అజయ్ తోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

**శ్రీరామగిరి బి ఆర్ ఎస్ అభ్యర్థి గా మద్దెల రమేష్..**

భారత రాష్ట్ర సమితి బలపరిచిన శ్రీరామగిరి సర్పంచ్ అభ్యర్థి గా రమేష్ ను పార్టీ ఏకగ్రీవం చేయగా తన శ్రేణులతో కలసి మునిగలవీడు నామినేషన్ కేంద్రంలో శనివారం నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు దోనికేని శ్రీనివాస్,కళాధర్ రాజు,ఎడ్ల మహేష్ తోపాటు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# వరంగల్ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

### కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ. కిషన్ రెడ్డి
### వరంగల్ రైల్వే స్టేషన్ ను పరిశీలించిన మంత్రి..
### భద్రకాళి,వెయ్యి స్థంబాల ఆలయం లో ప్రత్యేక పూజలు..
### హరిత కాకతీయ హెూటల్ లో వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం..
### రైల్వే మ్యానుఫ్యాక్టరింగ్ యూనిట్ ను పరిశీలించిన మంత్రి..
### హరిత కాకతీయ హెూటల్ లో మీడియా ప్రతినిధులతో సమావేశం..








హైదరాబాద్ తర్వాత అతి పెద్ద రెండవ నగర మైన వరంగల్ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి అన్నారు. శనివారం నగరం లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడానికి మంత్రి వందేభారత్ రైలు లో హైదరాబాద్ నుండి వరంగల్ రైల్వే స్టేషన్ కు చేరుకొని ఆధునీకరణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం భద్రకాళి,వేయిస్తంభాల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి అమ్మ వారి శేష వస్త్రాన్ని ,ప్రసాదాన్ని అందజేశారు. వేయిస్తంభాల ఆలయ ఆవరణ లో గల కళ్యాణ మండపం పనుల పురోగతిని ఆర్కియాలజీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. హరిత కాకతీయ హెూటల్ కు చేరుకొని పోలీసు వారి గౌరవ వందనాన్ని స్వీకరించి కాన్ఫరెన్స్ హాల్ లో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ,జీ డబ్ల్యూ ఎం సి ,ఆర్కియాలజీ,స్మార్ట్ సిటీ తదితర అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. హన్మకొండ జిల్లా పరిధి లో గల అయోధ్యపురం లో గల రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ (ఆర్ ఎం యు) ను మంత్రి క్షేత్ర స్థాయిలో సందర్శించారు.

అనంతరం హరిత కాకతీయ హెూటల్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పాత్రికేయులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మంత్రి పాల్గొని కేంద్ర ప్రభుత్వం నగరం లో చేపట్టిన చేపట్టబోతున్న వివిధ అభివృద్ధి పనులను గురించి తెలియజేశారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ...వరంగల్ నగరంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో కేంద్రప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాలను సమీక్షించేందుకు ఇక్కడికి వచ్చాను. దేశవ్యాప్తంగా కేంద్రం అభివృద్ధి చేస్తున్న 40 రైల్వే స్టేషన్లలో మొదటగా వరంగల్ రైల్వే స్టేషన్ పూర్తయింది. అభివృద్ధి పనులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చించి, అనేక విషయాలు తెసుకున్నాను. అమృత్, హృదయ్, హెరిటేజ్ సిటీ పథకాల కింద జరుగుతున్న పనులను సమీక్షించాను. 7 మెగా టెక్స్ టైల్ పార్కుల్లో ఒకటైన కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పనుల గురించి కూడా సమీక్షించాను. ఇప్పటికే భూసేకరణ పనులు దాదాపు పూర్తయ్యాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి రూ.30 కోట్లు అందజేశాం. మరో రూ.30 కోట్లు త్వరలోనే కేటాయిస్తాం. మొత్తం రూ.200 కోట్లతో కేంద్ర ప్రభుత్వం ఈ మెగా టెక్స్ టైల్ పార్కు నిర్మాణం చేపట్టనున్నాం. ఈ పార్కు ద్వారా రూ.1,700 కోట్ల పెట్టుబడులు వస్తాయి. 12,500 మందికి ఉపాధి కలుగుతుంది అని చెప్పారు. ఎవర్ టాప్ టెక్స్ అనే కొరియా కంపెనీ రూ.1100 కోట్ల మేర పెట్టుబడులు పెట్టనుంది. 11 వేల మందికి ఉపాధి కల్పిస్తామని ఒప్పందం చేసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ని ఆహ్వానించి పార్కు భూమిపూజ చేయించాలనే ఉద్దేశంతో ఉన్నాం.

వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు విషయంలో 696 ఎకరాల భూమి ఎయిర్ పోర్టు అధికారుల వద్ద ఉంది. ఇప్పటికే ఈ ఎయిర్ పోర్టు నిర్మాణానికి సంబంధించి క్లియరెన్స్ వచ్చింది. 2021లో నాటి పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వరంగల్ కు వచ్చి, నాటి సీఎం కేసీఆర్ కు మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణానికి ముందుకు రావాలని లేఖ ద్వారా కోరారు. ఇదే విషయంలో సహకరించాలని 2022 జూలై, 2023 ఫిబ్రవరిలో నేను స్వయంగా కేసీఆర్ కు లేఖ రాశాను. అయితే ఎలాంటి స్పందన రాలేదు. ఇప్పుడు 280 ఎకరాల భూమి సేకరించేందుకు ముందుకు వచ్చింది. భూసేకరణ త్వరగా ఎయిర్ పోర్టు అథారిటీకి అందజేస్తే త్వరగా నిర్మాణం ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. కాజీపేటలోని రైల్ మానుఫ్యాక్చరింగ్ యూనిట్ త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని ఎప్పటికప్పుడు రైల్వే అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది పనులు పూర్తి అవుతాయని భావిస్తున్నాను అన్నారు. వేయిస్తంభాల ఆలయ మంటపాన్ని పూర్తి స్థాయిలో పునర్నిర్మాణం చేశాం అన్నారు. వరంగల్ కోటకు సంబంధించిన భూమి అన్యాక్రాంతం అవుతోంది. అక్రమ కట్టడాల గురించి జిల్లా కలెక్టర్ కు ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా లేఖలు రాస్తున్నా కూడా ఎలాంటి ఫలితం లేకుండా పోతోంది. దీనిపై సీఎం, సీఎస్ కు లేఖ రాస్తాను అని అన్నారు. అమృత్ పథకం ద్వారా వరంగల్ నగరాభివృద్ధికి విడుదల చేసిన నిధులను వినియోగించుకుని పనులు పూర్తి చేయాలని ఆదేశించాను. అర్బన్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ కింద రూ.412 కోట్లు, హృదయ్ పథకం కింద ఘన్ పూర్ దేవాలయం,పద్మాక్షి దేవాలయం,కాజీపేట దర్గా,పురాతన కట్టడాల అభివృద్ధి పనుల కోసం విడుదల చేసిన నిధులను వాడుకోవాలని సూచించాను. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు కేటాయించింది. పత్తి కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సీసీఏ అధికారులను ఆదేశించాను. 2024-25లో 41 లక్షల బేళ్ల పత్తిని తెలంగాణలో కేంద్రం కొనుగోలు చేసింది. గతేడాది 110 కొనుగోలు కేంద్రాలు ఉండగా,ఇప్పుడు 123 కేంద్రాలకు పెంచి పత్తి కొనుగోళ్లు చేపడుతున్నాం. తేమ సమస్య కూడా పరిష్కారమైంది. రైతులు తీసుకొస్తున్న పత్తిలో తేమ శాతం సగటున 8 నుంచి 9 శాతం ఉంటోంది. సీసీఐ 12 శాతం వరకు తేమ ఉన్నా కూడా తీసుకునేందుకు సుముఖత వ్యక్తం చేసింది. పత్తి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దళారుల మాటలను విని మోస పోవద్దని రైతులను కోరుతున్నాను. 2014 వరకు ఇప్పటివరకు కేంద్రం సుమారు రూ.60 వేల కోట్ల ఎమ్మెస్పీ చెల్లించి కొనుగోళ్లు చేపట్టింది. రేషన్ సన్న బియ్యం పంపిణీలో ఎక్కువ భాగం కేంద్ర ప్రభుత్వ నిధులే ఉన్నాయి. రూ.1.20 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఖర్చు చేసింది. వరంగల్-మంచిర్యాల 4 లేన్ల హైవే, కరీంనగర్-వరంగల్ హైవే పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ రోడ్ల నిర్మాణానికి రూ.2400 కోట్లు ఖర్చు పెడుతున్నాం. వరంగల్ రింగ్ రోడ్డు పనులపై కూడా సమీక్ష చేపట్టాను. ఇప్పటికే 50 శాతం నిర్మాణం పూర్తయింది. మిగిలిన నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు రచించాలని అధికారులకు సూచించాను. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది. వరంగల్ నగరంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో కేంద్రప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాలను సమీక్షించేందుకు ఇక్కడికి వచ్చాను. దేశవ్యాప్తంగా కేంద్రం అభివృద్ధి చేస్తున్న 40 రైల్వే స్టేషన్లలో మొదటగా వరంగల్ రైల్వే స్టేషన్ పూర్తయింది. అభివృద్ధి పనులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చించి,అనేక విషయాలు తెసుకున్నాను. అమృత్,హృదయ్,హెరిటేజ్ సిటీ పథకాల కింద జరుగుతున్న పనులను సమీక్షించారు. ఈ కార్యక్రమం లో హనుమకొండ వరంగల్ పశ్చిమ కాంటెస్ట్ ఎమ్మెల్యే రావు పద్మ, హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి,వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు ఘంట రవికుమార్,బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,కార్పొరేటర్ లు గుజ్జుల వసంత చాడ స్వాతి,రావుల కోమల కిషన్ డి ఆర్ ఓ విజయలక్ష్మి, కుడా సి పి ఓ అజిత్ రెడ్డి, బల్దియా ఎస్ ఈ సత్యనారాయణ మాజీ ఎం పి.సీతారాం నాయక్ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ,కొండేటి శ్రీధర్,ధర్మారావు, పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు,వన్నాల శ్రీరాములు ఆర్కియాలజీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల ఆశీర్వాదంతోనే ఈ నామినేషన్ దాఖలు చేశాను

### కొందుర్గు గ్రామ 12వ వార్డు నెంబర్ అభ్యర్థిగా తొండపల్లి దర్శన్




**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 29** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కొందుర్గు గ్రామ 12వ వార్డు అభ్యర్థిగా తొండపల్లి దర్శన్ నామినేషన్ వేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ.....గ్రామ అభివృద్ధి పట్ల అంకితభావంతో, ప్రజల ఆశీర్వాదాలను అందిపుచ్చుకుంటూ, శనివారం 12వ వార్డు నెంబర్ గా నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాలు, పారదర్శక పాలన, మహిళల సాధికారత, యువత శ్రేయస్సు, మౌలిక సదుపాయాల విస్తరణ తమ ప్రాధాన్య లక్ష్యాలుగా ప్రకటించారు.నామినేషన్ దాఖలు సందర్భంలో గ్రామ ప్రజలు, అనుచరులు,పెద్దలు తీగలపల్లి గోపాల్,చిలుక నరేష్, రాజు, తొండిపల్లి కళ్యాణ్ తదితరులు అధిక సంఖ్యలో హాజరై మద్దతు తెలియజేశారు. ప్రజల సేవే తన ధ్యేయమని, అవకాశమిస్తే 12వ వార్డు కాలనీ ప్రజల సమస్యలను తీర్చిదిద్దుతానని అభ్యర్థి తెలిపారు.సామాజిక న్యాయం, అభివృద్ధి, సమాన అవకాశాలు ఈ మూడు ఆధారాల మీద గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తానని తొండపల్లి దర్శన్ సంకల్పం వ్యక్తం చేశారు.

## దీక్షా దివాస్ కార్యక్రమంలో

## పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు







**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 29:** రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది కెసిఆర్ సచ్చుడు తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో కెసిఆర్ తలపెట్టిన దీక్షా దివాస్ కార్యక్రమం సందర్భంగా పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అలాగే ఆసుపత్రిలో పేషెంట్లకు అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ వేమవరం సుధీర్ బాబు జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం బద్దుల రమేష్ ఎస్కే చాంద్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు బాలగోని నరసింహ మిర్యాల మల్లేష్ బొడ్డు అల్లయ దుండగుల సమ్మయ్య జాల అమరేందర్ రెడ్డి గోదాస్ ప్రవీణ్ బొలుగుల కృష్ణ వంగాల యాదయ్య నల్ల సైదులు బాసాని రాజు గట్టు శేఖర్ పెద్దగోని రాజు వంగాల సాయి తదితరులు పాల్గొనడం జరిగింది

## కేజ్రీవాల్‌కు షాక్.. బీజేపీలో చేరిన సీనియర్ నాయకుడు.. కండతడిపెడుతూ

### కేజ్రీవాల్‌కు కీలక సూచన

**హజారే సమయంలో ఉద్యోగాలు వదిలేసిన వారిని పార్టీ పట్టించుకోవడం లేదని విమర్శ**

**కేజ్రీవాల్ గారూ, ప్రజలు మిమ్మల్ని ఎందుకు విడిచి పెడుతున్నారో ఆలోచించాలని సూచన**

**పార్టీని వీడుతున్న వారి జాబితాలో నేనూ చేరాల్సి వచ్చిందని కన్నీటిపర్యంతం**

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) ఉప ఎన్నికలకు ఒక రోజు ముందు ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రాజేష్ గుప్తా పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌కు షాక్ ఇచ్చారు. ఆయన ఆమ్ ఆద్మీ పార్టీని వీడి బీజేపీలో చేరారు. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ ప్రతినిధిగా, పార్టీ కర్ణాటక ఇన్‌ఛార్జ్‌గా ఆయన పనిచేశారు. ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా సమక్షంలో ఆయన పార్టీలో చేరినట్లు ఢిల్లీ బీజేపీ ఒక ప్రకటనలో తెలిపింది.అన్నా హజారే ఆందోళన సమయంలో ఉద్యోగాలను వదిలేసిన వారిని ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పుడు పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. ఆమ్ ఆద్మీ నేతలు, కార్యకర్తలను వాడుకుని వదిలేస్తున్నారని ఆరోపించారు. "అరవింద్ కేజ్రీవాల్ గారూ, ప్రజలు మిమ్మల్ని ఎందుకు విడిచిపెడుతున్నారో మీరు ఆలోచించండి. నేను ఎల్లప్పుడూ మీ కోసం నిలబడ్డాను. టీవీ డిబేట్‌లలో కూడా పార్టీ తరఫున పోరాడాను" అని ఆయన భావోద్వేగానికి గురయ్యారు.ఆమ్ ఆద్మీ పార్టీ నేతలను, కార్యకర్తలను యూజ్ అండ్ త్రో పద్ధతిలో చూసే అలవాటు కేజ్రీవాల్ పతనానికి కారణమని ఆయన తీవ్రంగా విమర్శించారు.

# పేద హృదయం మెచ్చగా.. చల్లని చలికి వెచ్చగా..

**నిరుపేదలు, అభాగ్యులకు దుప్పట్ల పంపిణీ..**

**చాలా మందికి రాత్రి వేళల్లో సేవ..**

**ఈడెన్ ప్లాజా - యువైసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం..**

**ప్రశంసలు అందుకుంటున్న సేవకులు**

**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 29**ఒకవైపు ఇంటి నుంచి బయటకు వెళ్లలేనంతగా ఎముకలు కొరికే చలి.. అలాంటి చలిలో ఫుట్పాత్ ల మీద, పూరి గుడిసెల్లో జీవనం సాగించే నిరుపేద జీవులు అవుతున్నారు బలి.. అలా వనికి పోతున్న పేద హృదయాలకు ఓదార్పును కలిగించేలా చల్లని చలికి వెచ్చని దుప్పటిని దానం చేస్తూ ముందుకు సాగుతున్నారు పట్టణంలోని ఈడెన్ ప్లాజా - యువైసీ ఫౌండేషన్ నిర్వాహకులు. శుక్రవారం రాత్రి ఒకే విడతలు చాలా మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసి తమ ఔదార్యాన్ని చాటారు. ఇంకా పెద్ద ఎత్తున పంపిణీ చేస్తామని చెప్తున్నారు. గత వారం రోజులుగా తుఫాను ఇతర కారణాలవల్ల చలి విపరీతంగా ఉంది. సరైన గూడు లేని నిరుపేదలు ఈ చలిని తట్టుకోలేక పలు సందర్భాలలో ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు కూడా మనం



చూస్తున్నాం. ముఖ్యంగా వయోవృద్ధులు, చిన్నారులు ఇలాంటి సంఘటనలకు బలి అవుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో ఇక్కడ పేదలు ఉంటే అక్కడ వారి అవసరాన్ని గుర్తించి దుప్పట్లను అందజేశారు.షాద్ నగర్ రైల్వే స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి,, బస్టాండ్ లో, పురవీధుల్లో తిరిగి ఎక్కడ ఉంటే అక్కడ వీటిని అందజేశారు. ఇక్కడ మాత్రమే కాకుండా హైదరాబాదులోని మెటర్నిటీ హాస్పిటల్, ఉస్మానియా హాస్పిటల్, శంషాబాద్ తదితర చోట్ల కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు వివరించారు. వణిగించే



చలిలో వీరు అందించే సేవ సర్వత్ర ప్రశంసలు అందుకుంటుంది. ఈడెన్ ప్లాజా ఫంక్షన్ హాల్ నిర్వాహకులు జైద్ అబ్దుల్లా, కైసర్, నుమన్, యువైసీ ఫౌండేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ ఉస్మాన్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ సోహైల్, కోశాధికారి అబ్దుల్ ముతలిబ్ జామి, ఉపాధ్యక్షులు అక్రమ్, వంశీ, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ సోహెబ్, సహాయ కార్యదర్శులు యష్, ఫెరోజ్, సల్మాన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓటు మీది ఊరు అభివృద్ధి నాది

**మోత్కూల గూడ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు**

**సర్పంచ్ అభ్యర్థిగా జెట్ట జయమ్మ శంకరయ్య**

**తొలి అక్షరం/షాద్ నగర్,నవంబర్ 29** నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి జెట్ట జయమ్మ శంకరయ్య గ్రామ యువత, పెద్దలు, మహిళలు అందరి సహకారంతో సర్పంచ్ పోటీ చేసేందుకు బరిలో దిగారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శంకరయ్య నేడు వీర్లపల్లి గ్రామపంచాయతీ క్లస్టర్ లో మోత్కూల గూడ గ్రామ సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామాభివృద్ధికి దోహదపడుతానని గ్రామ ప్రజల సంపూర్ణ సహకారం, ఆశీస్సులతో విజయం సాధించి, గ్రామ సమస్యలను పరిష్కరిస్తానన్నారు.గ్రామం లో అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేస్తాను ,మోత్కూల గూడ గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని హామీ ఇస్తూ ముందుకు వచ్చారు. మీరు ఓటు వెయ్యండి నేను ఊరుని అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.




## రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా ఢిల్లీ వరల్డ్ హైస్కూల్ వార్షికోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరైన 16వ జిల్లా అదనపు జడ్జ్ మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్. స్వాతి రెడ్డి**

**ఎస్. స్వాతి రెడ్డిని ఘనంగా సన్మానించిన స్కూల్ యాజమాన్యం**

**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 29**షాద్ నగర్ పట్టణ రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్లో ఢిల్లీ వరల్డ్ హైస్కూల్ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. ఢిల్లీ వరల్డ్ హైస్కూల్ వార్షికోత్సవ సందర్భంగా ఆహ్వానాన్ని అందుకొని వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా 16వ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి హాజరయ్యారు. వార్షికోత్సవానికి హాజరైన న్యాయమూర్తి ఎస్. స్వాతి రెడ్డి ని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి సత్కరించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన 16వ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్. స్వాతి రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం ఢిల్లీ వరల్డ్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మరియు అధ్యాపకులకు, అక్కడకు విచ్చేసిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు పిల్లల రక్షణ చట్టం, బాల్యవివాహాల చట్టం, మరియు సీనియర్ సిటిజన్ ల చట్టంపై



న్యాయ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు న్యాయమూర్తి ఎస్ స్వాతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శాస్త్రా స్కూల్ విద్యార్థులకు గ్రీన్ బెల్ట్ ప్రదానం

**కరాటేతో వ్యక్తిగత రక్షణ, క్రమశిక్షణ మాస్టర్ సాయినాథ్**

**39వ వైబీకేసీఐ గ్రాండింగ్ టెస్ట్ విజేతలకు బెల్టుల ప్రదానోత్సవం ముఖ్య అతిథి ఎంఈఓ మనోహర్**

**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 29** వైబీబీఎఫ్ బ్లాక్ బెల్ట్ ఫెడరేషన్ వారు నిర్వహించిన 39వ యాదవ్ బుడోకాన్ కరాటే క్లబ్ ఇంటర్నేషనల్ గ్రాండింగ్ టెస్ట్ మరియు బెస్ట్ అవార్డు సెర్మని కార్యక్రమం శాస్త్రా పాఠశాలలో ఘనంగా రి%శీరి%. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వ్యక్తిగత రక్షణ కోసం నేర్చుకున్న కరాటేలో బాగా రాణించడంతో, వారికి గ్రీన్ బెల్ట్ ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫరూక్నగర్ మండల విద్యాధికారి టి. మనోహర్ హాజరయ్యారు. టి. మనోహర్ మాట్లాడుతూ వ్యక్తిగత రక్షణ మరియు క్రమశిక్షణ అనేది కరాటే వల్ల నేర్చుకోవచ్చని తెలిపారు. చదువులొక్కటే కాక, అన్ని విషయాల్లో విద్యార్థులు రాణించి పాఠశాలకు మరియు వారి



తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రా స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు పావని వైబీకేసీఐ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ ఉత్తేజ్ మాస్టర్ మరియు ఉపాధ్యాయ బృందం విజయవంతం చేశారు.

## ఐ-బొమ్మ, బప్పం పేర్లు ఎందుకు పెట్టాడో చెప్పిన ఐబొమ్మ రవి!

**ముగిసిన ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ**

**ఐ-బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ అని వెల్లడి**

**సాంకేతిక సమస్య కారణంగా బలపం పేరునే బప్పంగా పెట్టినట్లు వెల్లడి**

పైరసీ వెబ్‌సైట్లు 'ఐబొమ్మ', 'బప్పం'ల పేర్లు ఎందుకు పెట్టారనే విషయాన్ని ఐ-బొమ్మ రవి విచారణలో వెల్లడించాడు. ఐ-బొమ్మ రవిని అరెస్టు చేసిన పోలీసులు మొదట ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. ఈ కేసులో మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి అతడిని మరోసారి కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరగా, నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం అంగీకరించింది. అతడి రెండో విడత కస్టడీ నేటితో ముగిసింది.పోలీసుల విచారణలో అతడు పలు ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. ఐ-బొమ్మ పూర్తి



పేరు ఇంటర్నెట్ బొమ్మ అని తెలిపాడు. విశాఖలో సినిమాను బొమ్మ అని పిలిచేవారని అందుకే ఆ పేరు పెట్టినట్లు చెప్పాడు. మరో పైరసీ వెబ్‌సైట్‌కు బలపం అని పేరు పెట్టాలనుకున్నప్పటికీ, డొమైన్‌లో సాంకేతిక సమస్య కారణంగా 'ఎల్' అక్షరాన్ని తొలగించి 'బప్పం'గా మార్చినట్లు వెల్లడించాడు.ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ ఈరోజుతో ముగిసింది. ఇందులో భాగంగా పోలీసులు అతడిని మూడు రోజుల పాటు ప్రశ్నించి, కీలక విషయాలను రాబట్టారు. పైరసీకి సంబంధించిన అడ్వాన్స్‌డ్ సాంకేతికత గురించి పోలీసులకు రవి వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాలు టెలిగ్రామ్ నుండి తీసుకున్నవేనని చెప్పాడు. కస్టడీ ముగియడంతో పోలీసులు అతడిని కోర్టులో హాజరుపరిచారు.

# పరిశుభ్రమైన పాల ఉత్పత్తిలో మెళుకువలు..!



పరిపూర్ణ ఆరోగ్యంతో ఉన్న పాడిపశువు పొదుగు నుంచి నిర్దేశించిన వినియో 'పరిశుభ్రతా ప్రమాణాలను పాటిస్తూ పూర్తిగా పిండిన ద్రవాన్ని పాలుగా పేర్కొనవచ్చు. అయితే పశువు ఈనిన వారం రోజుల తర్వాత తీసినవే పాలుగా పరిగణించబడతాయి. ముర్రుపాలకు, పాలకు జీవ రసాయనకంగానే గాక భౌతికంగా కూడా చాలా తేడాలున్నాయి. ముర్రుపాలు కలిసిన క్యానులలోని పాలన్నీ త్వరగా విరిగిపోయే ముప్పు ఉంటుంది. పశువుల చెల్లించి నుంచే గాక పాలు పిండే వ్యక్తులు, వాడిన పాత్రలు, పరికరాల ద్వారా అనేక సేకరిస్తు వ్యాధిక్రిములు పాలలో ప్రవేశించి అందులో లభించే శ్రేష్టమైన మాంసకృత్తులు, ఎక్కువ విటమిన్లు, ఖనిజాల వంటి పోషకాల వల్ల వేగంగా వృద్ధిచెంది వినియోగదారుల ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి.

పైగా పాలను త్వరగా రోగగ్రస్త పులియజేసి, విరుగగొట్టి తర్వాత తక్కువ సమయంలోనే స్థాయిత 33 మురిగిపోయేటట్లు చేస్తాయి. పాలు పులియకపోయినప్పటికీ పిండిన తర్వాత వేలాది క్రమక్రమంగా గంట గంటకు సహజమైన సువాసన, రుచి, నాణ్యతలను ప్రమాదం కోల్పోతూ ఉంటాయి. క్షయ, బ్రూసెల్లోసిస్, న్యూమోనియా, మెదడువాపు, ?? గర్భవాతం, కామెర్లు, అతిసారం వంటి అనేక రకాల బ్యాక్టీరియా, వైరస్, అటువ పంగస్ వ్యాధి క్రిములు పాల ద్వారా మనుషులకు సంక్రమించి ప్రాణహాని రసాయ కలిగించే ముప్పు కూడా ఉంది. పాలకు సమీపం నుంచి ఎటువంటి వాసనలైనా త్వరగా పీల్చుకొనే స్వభావం ఎక్కువగా ఉంటుంది గనుక పాకల్లోని పశువుల వ్యర్థాలు, రవాణాలో పక్కనే ఉండే ఘాటైన పదార్థాలు, వంటశాలలో వెల్లుల్లి, ఉల్లి, ఇతర మసాలా దినుసుల వాసనలను పీల్చుకొని వృద్ధి పాలు సహజ వాసనకు దూరమవుతాయి.

ఒకప్పుడు మనం పెరట్లో పిండిన పాలను కొన్ని నిమిషాల్లోనే కాసి పులియ వినియోగించుకోవటం వల్ల అశుభ్రమైన పాలవల్ల వచ్చే సమస్యలు ఒక పట్ల ఇంటికి లేదా స్థానిక వినియోగదారులకు మాత్రమే పరిమితం అయ్యేవి. పాలు ఖచ్చి శుభ్రత పట్ల ఎక్కువ శ్రద్ధ చూపితే పచ్చిపాలను కూడా పొరుగు పట్టణాలకు వచ్చి దే. మంచి నాణ్యతతో తరలించి ఎక్కువ ధరలు పొందే అవకాశాలుంటాయి కేంద్రా 5 పైగా ఇప్పుడు అనేక డెయిరీలు కిలో వెన్నకు 700 రూపాయలకు పైగా ధర పాలను చెల్లించి పొరుగు జిల్లాల్లోనే గాక పొరుగు రాష్ట్రాల నుంచి కూడా పాలను స్వల్పం ఒక సేకరిస్తున్నాయి. దీనివల్ల అధిక ఆదాయాలు పొందాలంటే పరిశుభ్రత పట్ల తరలిం ఎక్కువ శ్రద్ధ పెట్టవలసిన అవసరం చాలా ఉంది.

ఇప్పుడు ఒక గ్రామీణ కమతంలోని ఒక క్షయరోగగ్రస్త పశువు లేదా పాడి రోగగ్రస్త పాలుపిండే వ్యక్తి వల్ల కలుషితమైన పాలు గ్రామస్థాయి, జిల్లా వాటి 'నే స్థాయిల్ని దాటి రాష్ట్ర-జాతీయ స్థాయిలో పంపిణీ జరిగే పాలలో ప్రవేశించి పాలు త వేలాది మంది పాల వినియోగదారుల ఆరోగ్యానికి ముప్పు కలిగించే బను ప్రమాదముంది. అటువంటి పాలతో కలిసిన లక్షల లీటర్ల పాలు సైతం ఉంచే పాలకు "పు త్వరగా నాణ్యతను కోల్పోయి పాల వ్యాపార సంస్థలు నష్టపోవటం ఎస్.

అటువంటి నష్టాలను నివారించడానికి పాలలో కృత్రిమమైన హానికర యాని రసాయనాలను కలిపే చట్టవ్యతిరేకతకు పాల్పడటం కూడా జరగవచ్చు.

పరిశుభ్రమైన పాలు: పరిశుభ్రమైన పాలలో ఎటువంటి రక్తపు చారికలు, కుదపలు, వెంట్రుకల మెరుగు న్నారు. క్రిమికీటకాలు, అన్య పదార్థాలు



ఉండకుండా, స్వచ్ఛమైన సువాసన కలిగి గే పరిసరా పాలైతే స్వచ్ఛమైన తెలుపు, ఆవు పాలైతే స్వల్ప పసుపు రంగుతో ఉండాలి నిర్మూలి రసాయనాలు కలిసిన పాలు మాత్రమే సాధారణ ఉష్ణోగ్రత స్థితిలో 5. ఎవ గంటకు మించి ఉంటాయనే వాస్తవాన్ని వినియోగదారులు కూడా గ్రహించాలి ఇంటికి చేరిన పాలను ఆలస్యం చేయకుండా వెంటనే కాచుకో యోగి చాలా మంచిది.

అయితే టెట్రాప్యాకింగ్లో ఉన్న పాలు మాత్ర కొన్నినెలల వరకు సాధారణ ఉష్ణోగ్రతలలో నిల్వ ఉంటాయి.నాణ్యత: ప్రస్తుతం ప్రపంచంలోనే మనదేశం పాల ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. మన పాలు -పాల ఉత్పత్తులకు విదేశాల్లో గిరాకీ క్రమక్రమంగా పెరుగుతోంది. మన ఉత్పత్తుల నాణ్యత పూర్తిగా యంత్రాలతో పాలు పిండే ఆధునిక విదేశీ డెయిరీలలోని పాల నాణ్యతకు దీటుగా ఉండనందున కొన్ని దేశాలు లోగడ మన గ్రామీణ పాడి కమతాలలో చేతులతో పాలు పిండుతున్నారనే నెపంతో దిగుమతులకు కొంతకాలం అభ్యంతరాలు వ్యక్తం చేశాయి.

## ఒక ఎకరంలో 15 రకాల పంటలను పండిస్తున్న మహిళా రైతు..!



మహారాష్ట్రకు చెందిన ఆదర్శ మహిళా రైతు వనిత ఎకరా పొలంలో ఏడాది కాలంలో పదిహేను రకాల పంటలను సాగు చేస్తున్నారు. దీనికోసం ఒక ఎకరా నమూనా సేద్య పద్ధతిని ఆమె అనుసరిస్తున్నారు. మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ జిల్లా చినీ వనిత స్వగ్రామం.. 35 ఏళ్ల వనితా బాల్ భీమ్ నెట్టి 2014 నుంచి ఒక ఎకరా నమూనా సేద్య పద్ధతిలో పంటలను సాగు చేస్తున్నారు. తన కుటుంబానికి సరిపడా సేంద్రియ, పోషకాహారాన్ని అందిస్తున్నారు. దాంతోపాటు మంచి నికరాదాయాన్ని ఆర్జిస్తున్నారు. నలుగురు ఆడపిల్లలకు చదువు చెప్పిస్తున్నారు. స్తోమత లేకపోవడంతో ఎనిమిదో తరగతి వరకే చదువుకున్నారు. ఆ తరువాత ఆమెకు పెళ్లి చేశారు. అందుకే ఆడపిల్లలకు చదువు ఎంత అవసరమో వనితకు తెలుసు. అందుకే తన నలుగురు కూతుళ్లను పీజీ వరకూ చదివించి వారందరికీ ఉద్యోగాల్లో స్థిరపడేలా చేయాలనుకున్నారు. నలుగురు ఆడపిల్లల్లో పెద్ద కూతురు డిగ్రీ చదువుతోంది. చిన్న కూతురు ఏదో తరగతి చదువుతోంది. అయితే ఆమె కలను నిజం చేసింది ఎకరా నమూనా సేద్య పద్ధతి.

వనిత, ఆమె భర్త బాల్భీమ్ ఇద్దరూ రైతులే. పంటల సాగుతో పాటు కుటుంబానికి తగిన ఆదాయం కోసం పాడి పశువులను సాకేవారు. అయితే ఎంత కష్టపడినా కూడా కుటుంబాన్ని పోషించుకోవడమే కష్టమయ్యేది. 2014లో స్వయం శిక్షాన్ ప్రయోగ్ (ఎస్ఎస్పీ), కృషి విజ్ఞాన్ కేంద్రం (కేవీకే) సంస్థలు నిర్వహించిన ఒక శిక్షణా కార్యక్రమానికి వనిత హాజరయ్యారు. అక్కడే వనితకు ఈ ఒక ఎకరా నమూనా సేద్య పద్ధతి గురించి తెలిసింది.గ్రామీణ మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడేలా చేసేందుకు ఎస్ఎస్పీ శిక్షణ ఇస్తుంది. ఆసక్తి ఉన్న మహిళలందరినీ సిద్దగిరిలోని సేంద్రియ వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళతారు. అక్కడ ఒక ఎకరాలోనే వంద రకాల పంటలను సాగు చేయడాన్ని నేరుగా మహిళలకు చూపుతారు. కుటుంబంలోని సభ్యులందరికీ ఒక అవసరమైన పోషకాలను అందించేలా ఆ పంటలను ఎంపిక చేసి సాగు చేస్తున్నారు.

ఆ ఒక్క ఎకరా పొలంలోని పంటల వైవిధ్యం చూసి వనిత కూడా తన కుటుంబానికి అవసరమైన సేంద్రియ, పోషకాహారాన్ని అందించేందుకు ఒక ఎకరా నమూనా పద్ధతిలో వీలయినన్ని పంటలను సాగు చేయాలని నిర్ణయించుకున్నారు. అలా నిర్ణయించుకోవడానికి కారణం ఉంది. వనిత భర్త మధుమేహం, అధిక రక్తపోటుతో జన్న బాధపడుతున్నాడు. అందుకే ఆమె కుటుంబ సభ్యుల ఆరోగ్యం గురించి ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నారు. కాల సేంద్రియ సేద్యం చేసి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తన కుటుంబ సభ్యులకు అందించాలనుకున్నారు. పంట ఉత్పత్తులను మార్కెట్లో అమ్మటానికి కాదు. ఈ కారణాలన్నింటి రీత్యా ఆమె ఒక ఎకరా నమూన సేద్యపద్ధతిని పంటల సాగుకు ఎంచుకున్నారు.

%2014 కంటే ముందు తమ ఎకరాతో పాటు మరో రెండెకరాలు కౌలుకు తీసుకొని సాగు చేసేవారు. అందులో రకరకాల పంటలను సాగు చేసేవారు. ఇప్పుడు ఈ మూడెకరాల్లో ఎకరా నమూనా సేద్య పద్ధతిలోనే మిశ్రమ పంటలను సేంద్రియ పద్ధతుల్లో సాగు చేస్తున్నారు. 2015లో మొత్తం 15 రకాల పంటలను సాగుచేశారు. అపరాలు, సిరిధాన్యాలు, కూరగాయల పంటలను ఎకరా నమూనా పద్ధతిలో సాగు చేశారు. ఎకరా పొలంలోనే రకరకాల పంటలను కలిపి సాగు వేయడం వల్ల పురుగుమందులు, ఎరువుల ఖర్చు తప్పింది. మరోవైపు భూసారం పెరిగింది. ఆ ఏడాది ఆమెకు మంచి దిగుబడి వచ్చింది. అందులో ఒక క్వింటా తమ ఇంటి అవసరాల కోసం ఉంచుకున్నారు. ఎకరాకు రూ.15 వేల ఖర్చయింది. ఖర్చులు పోను ఎకరాకు రూ. 20 వేల నికరాదాయం వచ్చింది. నా పొలంలో నీటి సంరక్షణ చేపట్టి భవిష్యత్తులో పళ్ల తోటలను సాగుచేయాలనేది నా ఆలోచన అంటారు వనిత.

## వేసవిలో కూరగాయల సాగు..!

ఏ పంటైనా సరే సరైన సమయంలో విత్తితే.. అదే ఆదాయానికి తొలి మెట్టు అవుతుంది. తక్కువ విస్తీర్ణంలో సాగు చేసి ఎక్కువ దిగుబడులు పొందడానికి అనువైన పంటల్లో ఆకుకూరలు, కూరగాయలు ప్రధానమైనవి. వేసవి పంటలుగా ఇవి రైతులకి మంచి ఆదాయాన్ని తెచ్చిపెడతాయి. ఇక వేసవి విషయానికొస్తే ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, అందుకు అనుగుణంగా ఉండే పంటలను ఎంపిక చేసుకోవడం అన్నిటికంటే ప్రధాన్యం. వేసవిలో పాలకూర కాకుండా అన్ని రకాల ఆకుకూరలు ఎంచుకోదగినవే. పంట ఎంపికలో వేసవికి అనుకూలమైన వితనాన్ని ఎంచుకోవడం కూడా ముఖ్యమే.

టమాట: మారుతం, పీ.కే.ఎమ్-1 రకాలు కొంత వరకు ఉష్ణోగ్రతను తట్టుకుంటాయి. అయినప్పటికీ టమాట మరీ ఎక్కువ ఎండ తాకిడి తట్టుకోలేదు. కాబట్టి అధిక ఉష్ణోగ్రత నమోదయ్యే ప్రదేశాల్లో టమాట సూచించదగినది కాదు.వంగ: వేసవికి సరిపడే రకాలు పురే క్లస్టర్ లాంగ్, శ్యామల, భాగ్యమతి, గులాబీలు.బెండ: వేసవిలో పండించేందుకు అనువైనవి ఆర్కా అనామిక, ఆర్కా అభయ.

తీగజాతి విషయానికొస్తే..

దోస: ఆర్.ఎన్. ఎస్. ఎమ్ 1, 3.

కాకర: పాలీ, ప్రాచి, అర్క హరిత

బీర: ఎమ్. ఎస్ %-- 401,403

%సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

మొదటగా ప్రధాన క్షేత్రాన్ని సిద్ధం చేసుకోవడానికి భూమిని 3-4 సార్లు చదును చేయాలి. పశువుల ఎరువుని కలిపి కలియ దున్నాలి. చిన్న మడులుగా చేసుకుని వంగ, టమాట, బెండ వంటి కూరగాయల్ని నాటుకోవచ్చు. తీగ జాతి కాయగూరలు అయితే బొద్దులను 60సెం.మీ దూరంలో వేసుకోవాలి. బోది గట్టుపైన లోపల వైపుగా విత్తుకోవాలి. అదే ఆకుకూరల సాగు అయితే చదునైన చిన్న చిన్న మడులను తయారు చేసుకోవాలి. విత్తనాలను విగా నాటుకోవాలి. అలా చేయడం వల్ల ఒకసారి పండించిన పంటలో నష్టం వచ్చినా మరో విడతలో లబ్ధి పొందవచ్చు. సీడ్లింగ్ ట్రేలలో నారును పెంచుకుంటే మొక్కలు దృఢంగా ఉంటాయి. ఇలా చేయడం వల్ల నారు చీడపీడలకు దూరంగా ఉండటమేగాక నారు మొత్తం ఒకే సైజులో ఉంటుంది. తీగ జాతి మొక్కలను 20-25 రోజుల వయసు గల మొక్కలను ట్రేలలో పెంచుకుని నాటితే త్వరగా కాపు వచ్చే అవకాశం ఉంటుంది. వేసవిలో మొక్కలు సాంద్రత ఎక్కువగా ఉండాలి.



## వెద విధానంలో వరి సాగు..

## "ఆదాయం బహుబాగు"!



ఈ రకమైన సాగు చాలా కాలం నుండి ఆచరణలో ఉంది, కానీ ఇటీవలి సంవత్సరాల్లో మరింత మంది రైతుపొలాలను తడి సంప్రదాయ పద్ధతులమాదిరిగా కాకుండా, పొడి గా ఉండే ప్రత్యక్ష సాగు కు రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. వెద విధానపు వరి సాగులో ఎలాంటి ప్రత్యేక భూ తయారీ విధానము(ధమ్ము చేయడం) లేకుండా, పొడిగా ఉండే భూమి దున్నబడుతుంది మరియు విత్తనాలు ఒకే సమయంలో నాటబడతాయి. దీని యొక్క ప్రయోజనం ఏమిటంటే, విత్తనాలు వరసల్లో ఏకరీతి లోతులో నాటబడతాయి మరియు వరసల మధ్య ఏకరీతిగా ఖాళీ ఉంటుంది, ఇది మొక్క ఎదుగుదలకు మంచి అవకాశాన్ని అందిస్తుంది. అయితే సంప్రదాయ పద్ధతిలో ఎకరానికి 25 నుంచి 30 కిలోల విత్తనాలు అవసరం. వెద విధానంలో 13 నుంచి 15 కిలోల విత్తనాలు మాత్రమే సరిపోతాయని తెలిపారు. విత్తనాలు రెండు మూడు రోజులు నానబెట్టి తర్వాత కూలీల ద్వార కానీ లేదా సీడ్ కమ్ ఫెర్టిలైజర్ డ్రిల్లర్ ఉపయోగించడం ద్వారా ఒక నెల సమయం ఆదా చేయబడుతుంది మరియు వరి నాట్లుపై పెట్టుబడి పెట్టిన మొత్తం కూడా ఆదా చేయబడుతుంది, ఎందుకంటే పొడి ప్రత్యక్ష సాగులో కార్మికుల ఆవశ్యకత తక్కువగా ఉంటుంది.

మరీ ముఖ్యంగా, ఇది సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే విత్తనం యొక్క ఆవశ్యకతను 50 శాతం కంటే ఎక్కువ మరియు నీటి ఆవశ్యకతను గణనీయంగా తగ్గిస్తుంది. పంట ఖర్చు తగ్గించడమే కాకుండా ఇది సంప్రదాయ చిత్తడి నేల వరి కంటే మెరుగైన దిగుబడిని ఇవ్వడం వలన, రాష్ట్రంలో వరి సాగులో పొడి నేరుగా విత్తడానికి ఎక్కువ మంది రైతులు ఆసక్తి చూపిస్తున్నారు.ఈ పద్ధతిని గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఎక్కువగా అవలంబిస్తున్నారుఇటీవలి కాలంలో కృష్ణా జిల్లా రైతు, తెలంగాణ సీఎం ల మధ్య పొడి ప్రత్యక్ష విత్తే పద్ధతి(వెద విధానపు వరి సాగు) చర్చ.తెలంగాణ సీఎం కె. చంద్రశేఖర్ రావు గారి నుంచి ఫోన్ కాల్ ద్వారా పిలుపు అందుకున్న కృష్ణా జిల్లా ఘంటసాల పాలెంకు చెందిన రైతు ప్రసాద్ రావు మాట్లాడుతూ, వరి సాగు కోసం తాను అవలంబించిన డ్రిల్ సీడింగ్ పద్ధతి సంప్రదాయ పద్ధతి నర్సరీ, ట్రాన్స్ ప్లాంటేషన్ కంటే మెరుగైన ఫలితాలను ఇచ్చిందని వివరించారు.

## పీతల సాగుకు పెట్టుబడి..!



సాధారణంగా పీతలను రెండు విధాలుగా పెంచుతారు. ఒకటి విత్తనం ద్వారా చేపట్టే కల్చర్. రెండోది గుల్లవిడిచిన పీతలను సేకరించి షెల్ గట్టిపడే వరకు పెంచే పద్ధతి. దీన్నే ఫాటనింగ్ అని కూడా అంటారు. హేచరీల నుంచి పిల్లలను సుమారు 100-150గ్రా.ల సైజు ఉన్నప్పుడు తీసుకొచ్చి, పెంపకం చేపడితే దాదాపు ఏడాది పాటు వీటిని పెంచాల్సి ఉంటుంది. కానీ పెద్దసైజు పీతలను మాత్రం మత్స్యకారుల నుంచి కొనుగోలుచేసి, రెండు మూడు నెలల పాటు చెరువులో పెంచుతుంటారు. ఆ తర్వాత శరీరంపై పెంకు గట్టిపడగానే మార్కెటింగ్ చేస్తుంటారు. ఈ బాక్సు కొనుగోలు చేయాలంటే దాదాపు ఒక్కో దానికి ధర రూ.50 పడుతుంది. అంటే వెయ్యి బాక్సులు, పీతలకు కలిపి దాదాపు రూ.లక్షకు పైనే పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. పీతలకు దాణాగా ట్రష్ ఫిష్ అందివ్వాలి. కిలో దాణాకు ధర రూ.30-40 వరకు పలుకుతుంది. ఇందులో పీతలకు పెద్దగా ఖర్చేమీ లేనప్పటికీ, ఎప్పటికప్పుడు పీతలను పర్యవేక్షించాలి. కాబట్టి కూలీల అవసరం ఉంటుంది. వారికే అధిక ఖర్చవుతుంది.

సాధారణంగా మీరు 10వేల బాక్సుల్లో పెంచుతున్నారనుకుంటే.. దాదాపు అవి మీకు లక్షల్లో ఆదాయం తెచ్చిపెడతాయి. ఎందుకంటే జాతీయ మార్కెటింగ్తో పోలిస్తే.. అంతర్జాతీయ మార్కెటింగ్తోనే ఇందులో అధిక లాభాలు పొందవచ్చు. మీరు కిలో పీతలు పెంచడానికి ఖర్చు రూ.500 పెడుతున్నారనుకుంటే.. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ధర ప్రకారం కిలోకు దాదాపు ధర రూ.750-800 పైనే ఉందని కొందరు రైతులు చెబుతున్నారు. దాదాపు నెల నుంచి రెండు నెలల సమయంలోనే పీతలు గుల్లవిడుస్తాయి. కాబట్టి వాటిని సేకరించి ప్యాక్ చేసి %--% 20గ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలో పెట్టి మార్కెటింగ్ చేస్తారు. ఇలా ఫ్రీజింగ్ చేసిన పీతలను సింగపూర్, మలేషియాకు ఎగుమతులు చేస్తూ.. మంచి లాభాలు పొందవచ్చని రైతులు అంటున్నారు. ఈ పీతల పెంపకంలో ప్రభుత్వాల ప్రోత్సాహం కరువైందని రైతులు వాపోతున్నారు. అవగాహన కల్పించి కొంతవరకు రాయితీలు ఇస్తూ.. రైతులను ప్రోత్సహిస్తే చేపల పెంపకం కంటే పీతలే ఎక్కువ లాభాలను తెచ్చిపెడతాయని అభిప్రాయపడుతున్నారు.

# అమలా పాల్ ఏం చేసినా లాభం ఉండట్లేదు..!



ఒకప్పుడు కోలీవుడ్ లో సూపర్ ఫాంలో ఉన్న అమలా పాల్ డైరెక్టర్ విజయ్ తో పెళ్లి డైవర్స్ మ్యాటర్ తో అమ్మడి ఫాం పూర్తిగా కోల్పోయింది. ఇప్పుడంటే పెళ్లైన హీరోయిన్స్ కి డిమాండ్ తగ్గలేదు కానీ ఆమె డైవర్స్ తీసుకున్న టైం లో అది కూడా వివాదాలతో కూడిన డైవర్స్ చేసుకోవడం వల్ల అది ఆమె కెరీర్ మీద ఎఫెక్ట్ పడేలా చేసింది. పెళ్లికి ముందు స్టార్ ఛాన్స్ లు అందుకున్న అమలా పాల్ ఆఫ్టర్ డైవర్స్ అరకొర అవకాశాలే అందుకుంది. అయితే వచ్చిన ప్రతి చిన్న అవకాశాన్ని వాడుకోవాలని చూసిన అమలా పాల్ తన మార్క్ చూపించడంలో వెనకబడింది. %సూశ్రీంశీ =ఝుం% - నవలల ఆధారంగా రూపొందిన టాప్ 10 సినిమాలు అమలా పాల్ సెకండ్ ఇన్నింగ్స్ అంత సంతృప్తిగా లేదని చెప్పొచ్చు. ఆమె చేస్తున్న సినిమాలేవి ఆశించిన ఫలితాలను అందుకోలేదు. సినిమాలే కాదు వెబ్ సీరీస్ లతో కూడా అమలా పాల్ ఆకట్టుకునే ప్రయత్నం చేసినా అది కూడా వర్క్ అవుట్ అవలేదు. అంతకుముందు కుడి ఎడమైతే సీరీస్ తో పర్వాలేదు అనిపించుకున్న అమలా పాల్ రీసెంట్ గా కడవర్ సినిమాతో కూడా సక్సెస్ అందుకుంది. ప్రస్తుతం తమిళ, హిందీ, మలయాళ భాషల్లో తనకు వచ్చిన అవకాశాలను చేస్తుంది అమ్మడు. %సూశ్రీంశీ =ఝుం% - ట్రెండీ టీజర్: 12%ష్ట ఖీఱఅశ్రీ% అయితే ఆత్మహత్యేనా? ఇక మరోపక్క తన ఫోటో షూట్స్ తో కూడా ఫాలోవర్స్ ని ఎట్రాక్ట్ చేసే పనిలో ఉంది అమలా పాల్. ఆమె చేస్తున్న ఈ ఫోటో షూట్స్ వల్ల అమ్మడికి మంచి మైలేజ్ వస్తాయని అనుకున్నా అవి కూడా పెద్దగా అవకాశాలు తీసుకు రాలేకపోతున్నాయి. తెలుగులో అమలా పాల్ ని ఫాలో అయ్యే ఫ్యాన్స్ ఉన్నారు. టాలీవుడ్ లో చరణ్ తో ఒక సినిమా నాగ చైతన్యతో మరో సినిమా చేసిన అమలా పాల్ ఆ రెండు సినిమాలతోనే మంచి ఫాలోయింగ్ ఏర్పరచుకుంది. తెలుగులో కొనసాగించే ఆలోచన లేని అమలా పాల్ తమిళ సినిమాలనే చేస్తూ వచ్చింది. పర్సనల్ లైఫ్ లో జరిగే విషయాల పట్ల కథానాయికల కెరీర్ ఎఫెక్ట్ అవుతుంది అని అమలా పాల్ లైఫ్ చూస్తే అర్ధమవుతుంది. ఇప్పటికీ ఆడియన్స్ లో తన ఐడెంటిటీని కాపాడుకునేందుకు అమలా పాల్ చాలా ప్రయత్నాలు చేస్తుంది కానీ అవేవి పెద్దగా లాభం చేయట్లేదు. అమలా పాల్ చేస్తున్న ఫోటో షూట్స్ అయితే ఆమె ఫాలోవర్స్ ని మాత్రం ఎంజాయ్ చేసేలా చేస్తున్నాయి. ఈ ఇయర్ మలయాళం లో రెండు సినిమాలు చేస్తున్న అమలా పాల్ సౌత్ లో మరిన్ని ఆఫర్స్ కోసం తెగ ప్రయత్నాలు చేస్తుంది.

# కొత్త హీరో మూడోసారి 100 కోట్లు



కొత్త హీరో మూడోసారి 100 కోట్లు అందుకుంటాడా? ఈ సినిమాపై తమిళనాడు, తెలుగు రాష్ట్రాల్లో అంచనాలు గట్టిగానే ఉన్నాయి. ముఖ్యంగా తెలుగులో 'మైత్రీ మూవీ మేకర్స్' లాంటి ప్రెస్టీజియస్ బ్యానర్ ఈ చిత్రాన్ని విడుదల చేస్తుండటంతో బజ్ రెట్టింపు అయ్యింది. సౌత్ ఇండియన్ సినిమాలో ప్రస్తుతం సరికొత్త ట్రెండ్ నడుస్తోంది. రొటీన్ కమర్షియల్ ఫార్మాట్‌లను పక్కనపెట్టి, యూత్‌కు కనెక్ట్ అయ్యే కంటెంట్‌తో వస్తున్న యంగ్ టాలెంట్స్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్నారు. ఈ కొత్త వేవ్‌కు అతిపెద్ద ఉదాహరణ ప్రదీప్ రంగనాథన్. దర్శకుడిగా కెరీర్ మొదలుపెట్టి, అనుకోకుండా హీరోగా మారి, ఇప్పుడు కోలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ స్టార్‌గా ఎదిగాడు. కేవలం రెండు సినిమాలతోనే వందల కోట్ల వసూళ్లు సాధించి, ఇప్పుడు మూడో సినిమాతో అరుదైన రికార్డుకు గురిపెట్టాడు. నార్త్ లో రూ.500 కోట్లు.. ఏఏ సినిమాలు వసూలు చేశాయంటే? ఈమధ్య కాలంలో ఏళ్లతరబడి కొనసాగుతున్న కొందరి హీరోలకు సైతం సాధ్యం కాని ఫీట్ కావడంతో ఇండస్ట్రీ మొత్తం ఆసక్తిగా గమనిస్తోంది. ప్రదీప్ పేరు దేశవ్యాప్తంగా పాపులర్ అవ్వడానికి కారణం 'లవ్ టుడే'. మొబైల్ ఫోన్ మార్చుకోవడం అనే సింపుల్, రిలేటబుల్ కాన్సెప్ట్‌తో నేటితరం యువతను ఆకట్టుకొని బ్లాక్‌బస్టర్ విజయం సాధించాడు. ఆ సినిమా ఊహించని విధంగా రూ.100 కోట్లకు పైగా వసూలు చేసి, ప్రదీప్‌ను ఓవర్‌నైట్ స్టార్‌ను చేసింది. అయితే, అతను లక్కుతో హిట్టు అందుకోలేదని 'డ్రాగన్'తో నిరూపించుకున్నాడు. ఆ సినిమాతో తన స్టార్‌డమ్‌ను పటిష్టం చేసుకోవడమే కాకుండా, వరుసగా రెండోసారి 100 కోట్ల క్లబ్‌లో చేరి, తన బాక్సాఫీస్ స్టామినాను చాటి చెప్పాడు.

దీంతో ప్రదీప్ మార్కెట్ రేంజ్ పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు అతని కెరీర్‌లో అత్యంత కీలకమైన 'డ్యూడ్' చిత్రం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. డబ్బున్న హీరోయిన్స్.. భర్తల కంటే వీళ్లకే ఎక్కువ ఆస్తి! ఈ సినిమాపై తమిళనాడు, తెలుగు రాష్ట్రాల్లో అంచనాలు గట్టిగానే ఉన్నాయి. ముఖ్యంగా తెలుగులో 'మైత్రీ మూవీ మేకర్స్' లాంటి ప్రెస్టీజియస్ బ్యానర్ ఈ చిత్రాన్ని విడుదల చేస్తుండటంతో బజ్ రెట్టింపు అయ్యింది. పండగ సీజన్‌లో విడుదలవుతున్న చిత్రాలన్నింటిలో 'డ్యూడ్'కే రికార్డు స్థాయిలో ఓపెనింగ్స్ వస్తాయని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఈ సినిమా బ్రేక్ ఈవెన్ కావాలంటే కచ్చితంగా రూ.100 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టాలి.

# వావ్ మేకప్ లేకుండా కూడా భలే క్యూట్‌గా ఉందే



ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో వరుసగా హాట్ ఫోటోలు వీడియోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం సినిమాలు ఏమీ లేకున్నా కూడా సోషల్ మీడియాలో హాట్ ఫోటోలు షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తున్న విషయం మనం రెగ్యులర్ గా చూస్తూనే ఉన్నాం. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేసింది. ఆ ఫోటోలు చూసి చాలా మంది షాక్ అవుతున్నారు. ఆ ఫోటోల్లో నభా నటేష్ మేకప్ లేకుండా ఉంది. మేకప్ లేకుండా చాలా మంది హీరోయిన్స్ ను కనీసం చూడలేం. వారు కూడా మినిమం మేకప్ లేకుండా బయటకు వచ్చేందుకు ఆసక్తి చూపించరు. 'సలార్ 2' కంటే ముందే3' పని మొదలు నభా నటేష్ మాత్రం మేకప్ లేకుండా కూడా ఇలా ఫోటోలకు ఫోజ్ ఇచ్చి భలే ఉందే అనే టాక్ ను సొంతం చేసుకుంది. హీరోయిన్ గా ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలు చాలానే చూశాం.

కానీ ఇలా మేకప్ లేకుండా మాత్రం ఎప్పుడు చూడలేదు అన్నట్లుగా కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇస్మార్ట్ శంకర్ సినిమా తో మెప్పించిన ముద్దుగుమ్మ నభా నటేష్ ఆ తర్వాత పలు సినిమాల్లో నటించింది. కానీ ఆశించిన స్థాయిలో సక్సెస్ లను దక్కించుకోవడంలో విఫలం అయ్యాయి. హీరోయిన్ గా ఇదే రేంజ్ లో అందాల ఫోటో షూట్ తో ఆకట్టుకుంటూ ఉంటే తప్పకుండా మళ్లీ సినిమాలతో ఈమె బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# ఒంపుసొంపులతో కవ్విస్తున్న వింక్ బ్యూటీ



వింక్ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్ సినిమాలతో మెప్పించలేక పోతుంది. వచ్చిన ప్రతి ఆఫర్ కూడా నిరాశ పరుచుతూనే ఉంది. అయినా కూడా ఈ అమ్మడు రెగ్యులర్ గా వార్తల్లో నిలుస్తూనే ఉంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు సోషల్ మీడియా ద్వారా ఈ ఫోటోలు షేర్ చేయడంతో వార్తల్లో నిలిచి అందాల ఆరబోత విషయంలో చర్చనీయాంశంగా మారింది. ముద్దు గన్ను పేల్చి.. కన్ను గీటిన ఈ అమ్మడు అప్పటి నుండి ఇప్పటి వరకు సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంది. ఈ మధ్య కాలంలో ఈ అమ్మడి స్కిన్ షో కు ఎంతటి వారు అయినా ఫిదా అవ్వాల్సిందే అన్నట్లుగా ఆకట్టుకునే ఫిజిక్ తో మెప్పిస్తూ ఉంది. ప్రియా ప్రకాష్ వారియర్ అందాల ఆరబోతకు మరోసారి నెటిజన్స్ వావ్ అంటున్నారు.నవలల ఆధారంగా రూపొందిన టాప్ 10 సినిమాలు చిరు నవ్వుతో సైడ్ కి చూస్తూ క్లీ వేజ్ షో తో స్కిన్ టోన్ డ్రెస్ లో ప్రియా ప్రకాష్ వారియర్ చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ రేంజ్ లో అందంగా ఉన్నా కూడా పాపం ముద్దుగుమ్మ కి లక్ కలిసి రావడం లేదు అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రియా ప్రకాష్ వారియర్ వయసు తక్కువే. కనుక ముందు ముందు అయినా ఈ అమ్మడు ఇదే రేంజ్ లో అందాల ఆరబోత చేస్తే తప్పకుండా హీరోయిన్ గా సత్తా చాటే అవకాశాలు ఉన్నాయి అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఒంపు సొంపులతో ఆకట్టుకునే ఈ అమ్మడికి ఈ ఫోటోలతో అయినా ఒకటి రెండు సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటుందేమో చూడాలి.

# రెచ్చగొట్టే విధంగా అందాల 'ఖుషి'



అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హిందీలో పలు సినిమాల్లో సిరీస్ ల్లో నటించిన జాన్వీ సక్సెస్ దక్కించుకోకున్నా కూడా తన హాట్ ఫోటోలతో పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆ పాపులారిటీ వల్లే ఎన్టీఆర్ కు జోడీగా దేవర సినిమాలో నటించే అవకాశం ను దక్కించుకున్న విషయం తెల్సిందే. అక్క దారిలోనే ఖుషి కపూర్ కూడా అందాల ఆరబోత చేయడం మొదలు పెట్టింది. ఇండస్ట్రీలో చాలా కాలంగా ఉంటున్న ఖుషి కపూర్ ఈ మధ్య కాలంలో హీరోయిన్ గా మెల్ల మెల్లగా అడుగులు వేసే ప్రయత్నాలు చేస్తోంది. అందుకు గాను ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ తో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోంది'సలార్ 2' కంటే ముందే '%ఖ+ఖీ% 3' పని మొదలు తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. క్లోజప్ లో క్లీ వేజ్ షో తో మతి పోగొడుతున్న ఈ అమ్మడి అందాల ఆరబోతకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఈ రేంజ్ లో అందాల ఆరబోత తో అక్క జాన్వీ కపూర్ కి తక్కువేం కాదు అన్నట్లుగా చెప్పేందుకు ప్రయత్నాలు చేస్తుంది అనిపిస్తుంది. అతిలోక సుందరి నట వారసురాలిగా ఖుషి కపూర్ కి మంచి ఫాలోయింగ్ ఉంది. ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ను షేర్ చేయడం ద్వారా బాలీవుడ్ తో పాటు సౌత్ లో ముఖ్యంగా టాలీవుడ్ లో వరుస ఆఫర్లు దక్కించుకునే అవకాశాలు లేకపోలేదు అన్నట్లుగా మీడియా సర్కిల్స్ లో టాక్ నడుస్తోంది.